Reg No B 105
GOLKONDA PATRIKA
HYDERABAD

నంపుటి 9 : సంచిక 195
పేజీలు 4 : వెల 0/10
హైదరాబాద్ : బుధవారం
25-7-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

నంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

25.7.56
102115

స్యూఢిల్లీ, జూలై 24 ... సుఖ్ తన మంత్రి వదవికి ... కారణాలను సూచి 26వ తేదీన ... రట.
రాష్ట్రపతి నేడాయన రాజీనామా...

పబ్లిక్ సర్వీస్ కమీషన్ సిఫారసులు త్రోసివేసే ప్రభుత్వ అలవాటు

అన్నగారఖలతోపాటు ఆర్.టి.డి. విభజన

రాష్ట్ర అసెంబ్లీలో డిప్యూటీ హోంమంత్రి స్పష్టీకరణ

హైదరాబాద్, జూలై 24

కొత్తరాష్ట్రం ఏర్పాటునకు గాను హైదరాబాద్ ప్రభుత్వ శాఖలన్నింటి వలెనే రోడ్ ట్రాన్స్‌పోర్టు శాఖకూడా విభజింప బడుతుందనీ మూడు భాషా ప్రాంతాల కనుగుణంగా ఆస్తి, అప్పులు, స్టాఫు, ఉద్యోగులు మున్నగు విభాగాల విభజన విషయమై అంతర రాష్ట్ర స్థాయిని సమాలోచనలు జరుగుతున్నాయనీ నేడు రాష్ట్రశాసన సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ డిప్యూటీ హోంమంత్రి శ్రీ ఎఖలేకర్ తెలిపారు. రాష్ట్రంలో 24 బస్సు డిపోలున్నాయి. వాటిలో 7 డిపోలు మరాట్వాడాలో ఉన్నాయి. 1952-55 లో ఆర్-టి-డి- మొత్తం ఆదాయం 2.74 కోట్లు, 2.63 కోట్లు, 2.60 కోట్లు, 2.78 కోట్లు వచ్చినట్లు ఉంది, ఈ ఆర్-టి-డి- అధీనంలో రాష్ట్రమందు 795 బస్సులు నడుస్తున్నాయి. వీటిలో 30 డబుల్ డెక్కర్ బస్సులుకూడా కలవు.

డిప్యూటీ మంత్రుల మోటార్ లోన్లు

హైదరాబాద్ ప్రభుత్వంలోని కి మంది డిప్యూటీ మంత్రులకు రు. 9 వేల చొప్పున మోటారు కార్లకు గాను ఋణాలు ఇవ్వబడ్డాయి. ఆ అప్పు మొత్తాల్లో కొంత కొంత తీర్చబడ్డాయి కూడా- రాష్ట్ర విభజన తర్వాత కొత్త ప్రభుత్వంలోకూడా వీరు ఉపమంత్రులుగా ఉంటే రాష్ట్రాల బిల్లు 75(1) క్లాజు ప్రకారం మిగిలిన ఋణం రాబట్టబడుతుంది లేకపోతే కారును ఉంచుకోవలసుకుంటే వచ్చే ప్రభుత్వానికి డబ్బు పడ్డితోనహా కట్టాలి. ఈ సమాచారాన్ని డిప్యూటీ మంత్రి శ్రీ విరూపాక్షప్ప అసెంబ్లీలో తెలిపారు.

హైదరాబాద్ స్టేట్ బ్యాంక్

మరో ప్రశ్నకు మంత్రి వినాయకరావు జవాబిస్తూ హైదరాబాద్ స్టేట్ బ్యాంకు భవిష్యత్తు నిర్వహణ విషయం ఆలోచనలో ఉందనీ మేనేజిమెంటు మారినంత మాత్రాన బ్యాంకుకు ప్రభుత్వపు అప్పుల పరిస్థితి ఏమీ మారబోదనీ అన్నారు. బ్యాంకు విభజనకూడా జరిగితే ఆస్తి అప్పుల విభజన జరుగుతుందంటూ ఆయన ప్రభుత్వానికి యీ బ్యాంకులో అప్పులకన్న ఆస్తి ఎక్కువ ఉందని పేర్కొన్నారు.

హాలీకరెన్సీ

రాష్ట్రంలో ప్రస్తుతం చలామణిలో ఉన్న హాలీ కరెన్సీ విలువ రు. 352.34 లక్షలని డిప్యూటీ ఆర్థిక మంత్రి ఒక ప్రశ్నకు జవాబు తెలిపారు-

స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ ఎక్కాబోటి 1956 మార్చి ఆఖరుకు 684 జాతులు క్రమబద్ధీకరించబడ్డాయని తెలిపారు. కొత్త హైదరాబాద్ మున్సిపాలిటీలబిల్లు చట్టం కాగానే టౌన్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుపబడుతాయని కూడా ఆయన అన్నారు. రాష్ట్రంలో 10 కాలేజీలు యీ యేడు స్థాపింపబడ్డాయనికూడా ఆయన చెప్పడం జరిగింది.

హైదరాబాద్ భూమి విభజన నిరోధక బిల్లు (1955)పై అందచేయబడిన సవరణలపై శాసనసభ్యులకు ఆలోచించుకొనే అవకాశం యివ్వాలని నేడు రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు కోరినమీదట నేడుశాసన సభ వాయిదా పడింది.

స్థానిక స్వపరిపాలనా మంత్రి ప్రతిపక్ష నాయకుని సూచనకు ఆక్షేపణ తెలుపలేదు. ఈ సవరణలు తప్ప అజెండాలో మరో విషయం లేనందున అసెంబ్లీ వేళకికాయిదా పడింది.

అరెస్టయిన శాసనసభ్యులు

అసెంబ్లీలో స్పీకర్ వివరణ

హైదరాబాద్, జూలై 24

గత ఏప్రిల్‌నుండి జూన్ లోగా ఐ-పి-సి 44వ, 186, 511 సెక్షన్ల ప్రకారం 12 మంది శాసనసభ్యులు అరెస్టయి శిక్షలనుభవించినట్లు నేడు రాష్ట్ర శాసనసభలో స్పీకరు తెల్లడించారు. వీరంతా మరాట్వాడాలో జరిగిన బొంబాయి సత్యాగ్రహంలో పాల్గొన్నవారు.

ఈ 12 మందిలో యిప్పటికి విడుదలైనవారు వీరు: వి-డి దేశపాండే, అంకుశరావుపూరే, శ్యాంరావు నాయక్, ఉద్ధవరావు పాటిల్, విశ్వనాథరావు పాటిల్, శ్రీపతిరావు కదం, భుజంగరావు దేశముఖ్, అన్నాజీరావు గవాణే, ఆర్-పి దేశముఖ్, రాంరావు అరుగోంకర్, అచ్యుతరావు కాపడే, భాపూరావ్ దేశముఖ్.

ఇండో-చైనీస్ మిశ్రమ పద్ధతి

న్యూఢిల్లీ, జూలై 24

గత పార్లమెంటు సెషన్‌లో ఒకమంత్రి సూచించినట్లు మనదేశములో వరదనిరోధక పథకాలు చైనా పద్ధతిలో నిర్వహిస్తున్నారా లేక అమెరికా పద్ధతిలోనా అని ఈవేళ లోకసభలో శ్రీకాబుల్ ఒక ప్రశ్న వేశారు.

ప్రధాని కలిపించుకొని ఇంజనీరింగ్ పద్ధతి ప్రకారం అవధకాలు నిర్వహించ బడుతున్నాయన్నారు. అంటే దేశ పరిస్థితులను నదులగతులను పరిగణించి పథకాలు అమలు పరుస్తున్నామని ఆయన వివులపరిచారు- అమెరికాలో యంత్రాలు ఎక్కువగనుక సాధారణంగా వాటినే ఎక్కువ వాడుతారు. చైనాలో యంత్రాలుతక్కువ వాడుతారు. మనదేశంలో అటు యంత్రాలూ, ఇటు మానవకృషి కూడా మిళితమై వరద నిరోధక పథకాలు నిర్వహించబడుతున్నాయని ప్రధాని అన్నారు.

కామత్: జీవో! అయితే ఇండో-చైనీస్ మిశ్రమ పద్ధతి అన్నమాట-

పట్టపగలు నడిరోడ్డుపై హత్య

నాందేడు, జూలై 23

నడిరోడ్డుపై గతవారం పట్టపగలు యిక్కడొక హత్యజరిగింది.

వ్యాపారసంబంధాలుగల యిరువురువ్యక్తులు తీవ్ర వాదోపవాదాలకుదిగారని, ఆతరువాత వారిలో ఒకడు మరొకనిని పొడిచాడని, ఆ మనిషి వెంటనే చనిపోయాడని తెలుస్తున్నది. నిందితుని పోలీసులు అరెస్టు చేశారు.

రెండుమాసాలలో పట్టణంలో జరిగిన హత్యలలో యది ఐదవది.

1954-55 నివేదికలో మరోసారి తీవ్రవిమర్శ

హైదరాబాద్, జూలై 24

హైదరాబాద్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సిఫారసులను ప్రభుత్వం ఖాతరుచేయని సంఘటనలే ఎక్కువవుతున్నాయని 1954-55 సంవత్సరపు హైదరాబాద్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నివేదికలో పేర్కొనబడింది. నేడీ నివేదికను, నివేదికకు ప్రభుత్వ మెమోరాండంను ముఖ్యమంత్రి రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టారు.

మొత్తం పబ్లిక్ సర్వీసు కమీషన్ 693 సిఫారసులు కావించగా 473 సిఫారసులు ఆమోదింపబడ్డాయట. గత సంవత్సరం నివేదికలో పేర్కొనబడిన కేసులకన్న తీవ్రమైన రి కేసుల విషయంలో కమీషన్ సిఫారసులు త్రోసివేయబడినట్లు నివేదికలో ఉంది.

అసలు నియమావళి ప్రకారం సర్వీసు కమీషన్ ఒక సలహా సంఘం వంటిది మాత్రమే. దాని సిఫారసులు ఆమోదింపబడాలని ప్రభుత్వాన్ని బలవంతపరిచే అధికారం దానికి లేదు. అయినప్పటికీ పబ్లిక్ సర్వీసు కమీషన్ సమర్థవంతంగా పనిచేసే దానివల్ల ఏదైనా లాభం కలగాలంటే దాని సిఫారసులను తప్పకుండా ఆమోదించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కమీషన్ - కామకుటి వలెనే - భావిస్తున్నది. ఒక అరు కేసులలో కమీషన్ సిఫారసుల్ని త్రోసిరాజనడం కనిపించకపోయినప్పటికీ ప్రతిసారీ ఇలా సిఫారసుల్ని కాదనడం ఒక చెడు సంప్రదాయంగా పరిణమించగలదని నివేదికలో కమీషన్ పేర్కొన్నది.

మరో 80 సిఫారసుల విషయంలో కమీషన్ నివేదికా వ్యవధిలోగా ప్రభుత్వంనుండి ఏవిధమైన సమాధానాలూ రాలేదట.

హైదరాబాద్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 1954-55 నివేదికలో యింకా యీ దిగువ విషయాలు పొందుపరచబడ్డాయి:

కమీషన్‌తో వ్యవహారాలందు ప్రభుత్వశాఖల దృక్పథంలో కొంత అభివృద్ధి గోచరించింది. ప్రభుత్వ శాఖలు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నడిచిన సంఘటనలు యీ యేడు కొంత తక్కువే- కాని కమీషన్ ఏకి అడిగినదానికి ఇవ్వవలసిన సమాధానాన్ని అమితంగా ఆలస్యం చేసే ప్రభుత్వ శాఖల 'జబ్బు' మాత్రం అలాగేఉంది.

పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యులు వీరు: ఎన్. బి. జెజ్జీ (అధ్యక్షుడు), జాకిరలీ మీర్జా (సభ్యుడు), రాజా ధోండ రాజ్ బహద్దర్ (సభ్యుడు).

ధాన్యంధరల పెరుగుదల

బికానీరు, జూలై 24

బికానీరు హైదరాబాదునుండి పి. బాలకృష్ణారెడ్డిగారిలా తెలుపుచున్నారు:

ప్రభుత్వమువారు ధాన్యపు ధరలు యెక్కువ కావడము మూలమున పేదలు ఇబ్బందులు పడగలవని నబ్బీడీ ఇచ్చి (కొన్నవి) బజారు రేటుకు మూడు రూపాయలు తక్కువకు అమ్ముటకు నిర్ణయించినారు. కాని బికానీరు పట్టణంలో కొందరు నాయకులు ఏకమై వాటాలు వేసుకొని నంబరు ఒకటిగల జోన్నలను చూపించియెక్కువధరగల సరుకు పట్టిని చూపించి ప్రభుత్వము నుండి నబ్బీడీని గ్రహించిరి. కాని వారు తక్కువ ధరకు అమ్మవలసి ఉండగా అందుకు విరుద్ధముగా వ్యవహరించుచున్నారు. ప్రభుత్వ అధికారులు ఈ విషయమై తగు చర్య తీసుకొనవలసి ఉన్నది.

1952-56 తెలంగాణా ఆబ్కారీ ఆదాయం

శాసనసభలో శ్రీ రంగారెడ్డిగారి వివరణ

హైదరాబాదు, జూలై 24

శ్రీమతి ఆరుట్ల కమలాదేవి వేసిన ప్రశ్నకు రెవెన్యూ ఆబ్కారీ అటవీ శాఖలమంత్రి కా. వి. రంగారెడ్డి గారు నిన్న అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఇచ్చిన సమాధానమందు ఆబ్కారీశాఖపై 1952 లో రు. 66758242 న్నూ 1953 లో రు. 59286781 న్నూ 1954 లో రు. 57275710 వచ్చినదని తెలిపారు.

ఆబ్కారీ కాంట్రాక్టులు ఏప్రాంతంలోను గీసేవానిచే చెట్టుఅంపాతిపడకపై ఇవ్వబడలేదని కాంట్రాక్టుల నడిపేపద్ధతి సరుగ్గదంతంగా ఉంటే సహకారసంస్థలకు కాంట్రాక్టులు ఇవ్వబడగలవని ఈ సంవత్సరంలో వేయబడిన మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

అంజార్‌లో ఇప్పటికి 103 శవాలు

బయటపడిన వైనం

భుజ్, జూలై 24

నేటి ఉదయంవరకు అంజార్‌లో 103, సమీప గ్రామాలలో 8 శవాలు వెలికి తీయబడినట్లు కచ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ బి- జి- ఖబడే నేడు యు- పి- ఐ- ప్రత్యేక ప్రతినిధికి తెలిపారు-

తీవ్ర గాయాలకు లోనయిన 64 మంది భుజ్ ఆసుపత్రిలోచికిత్సపొందుతున్నారని శ్రీ ఖబడే అన్నారు- అంజార్ ఆసుపత్రిలో 34 మంది తీవ్రంగా గాయపడిన వారున్నారు- వారిలో చాలమంది ఎప్పుడైనా చనిపోవచ్చునని చీఫ్ సెక్రటరీ అన్నారు.

అంజార్‌లో 800 భవనాలపరకూ నేలమాలినవి- అందు రెండు దేవాలయాలు కూడ అన్నవి-

నిరాశ్రయులైన 16,000 మంది వ్యక్తులకు ఆశ్రయాన్ని సమకూర్చేయడానికి కచ్ ప్రభుత్వం ఉచిత అన్నశాలల్ని తెరిచినది-

కచ్ పాకిస్థాన్ సరిహద్దులోని ప్రత్యేక రిజర్వు పోలీసులు కూడ పడిపోయిన భవనాల అడుగున పడిన శవాల్ని తీయడానికి పిలువబడినారు- వారి సంఖ్య చాలఎక్కువగా ఉండగలదని భావించబడుతున్నది-

సరైన న్యాయవిజ్ఞానం

లేనందున, లంచాలు తింటున్నందున వరపతి నుపయోగించి లాభసాటి వ్యవహారాలు నడుపుతున్నందున పబ్లిక్ సర్వీస్ కమీషన్‌తో సంప్రదించి ప్రభుత్వం నీలంగా మున్సిఫ్ మేజిస్ట్రేట్ అబుల్ కాశీంను బర్తరఫ్ చేసింది.

విద్యార్థులు కాదలిచిన కాలేజీ ప్రొఫెసర్లు

హైదరాబాద్, జూలై 24

మరాట్వాడాలో కాలేజీ ప్రొఫెసర్లుకూడా లాయర్లు కదవాలని విద్యార్థులు కాదలుస్తున్నారు!

ఆగస్టు 15 నుండి ప్రాంతీయ మయ్యే మాక్ లండ్ పరిషత్ లాకళాశాలలో చేరడానికి ఇప్పటికే ప్రిన్సిపాల్ తప్ప బొంగాబాద్‌లోని అందరు ప్రొఫెసర్లు దరఖాస్తులు పెట్టారు.

(యు-పి-ఐ)

మోటార్ ఆపరేటర్ల సభ

జరుపుటకు హైదరాబాద్ మోటార్ యూనియన్ నిర్ణయం

హైదరాబాదు, జూలై 24

హైదరాబాద్ మోటార్ యూనియన్ కార్యవర్గ సమావేశమందు ప్రభుత్వం మోటార్ ఆపరేటర్ల ప్రాతినిధ్య సంస్థగా యూనియన్‌ను గుర్తించినందుకు సంతృప్తి వెల్లడించబడినది. ఈ సమావేశానికి మెహదీ నవాజ్ జంగ్ అధ్యక్షత వహించారు.

ప్రధాన కార్యదర్శి ఖుర్షీద్ హసన్ యూనియన్ ఎదుర్కొంటున్న సమస్యల వివరించారు ఈ సమావేశంలో. సమీప భవిష్యత్తులో ఆంధ్ర ఆపరేటర్లతో కలసి ఉభయ ప్రాంతాల ఆపరేటర్ల సంఘం ఒకటి జరుపాలని నిర్ణయింపబడినది.

సరిహద్దు సంఘటనలపై సమగ్ర పరిహారం

పాకిస్తాన్ 'మూగనోము' వైఖరినిగురించి శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జూలై 24

సరిహద్దు అలజడిలో మృత్యువు వాతబడిన భారతీయులకుటుంబాలకు నష్టపరిహారం చెల్లించవలసిన పాకిస్తాన్ ప్రభుత్వం తమతో వ్యక్తపరచినట్లు నేడు లోక సభలో ప్రధానమంత్రి శ్రీనెహ్రూ చెల్లడించారు. ఎట్టకేలకు నెహ్రూ-నూన్ అల్లర్లలో చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు కొంత మొత్తాన్ని అందజేయుటకు పాక్ ప్రభుత్వం ఇష్టపడినదనీ, గత ఆరు వారాలక్రితం పాకిస్తాన్ ప్రభుత్వం తమ వాగ్దానాన్ని పూర్తిచేసికొనలేదని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

లోకసభలో శ్రీమిశ్రా ప్రశ్నిస్తూ సరిహద్దు అల్లరులకు గురియై మృత్యువు వాతబడిన వ్యక్తుల కుటుంబాలకునష్టపరిహారాన్ని చెల్లించడంలోపాకిస్తాన్ ప్రభుత్వం ఏదైనా నియమాన్ని పాటిస్తుందా? అలాగన రెండవ కాశ్మీర్ లోగల మిథిలా ప్రదేశంలో జరిగిన అల్లరులకు పాకిస్తాన్ నష్టపరిహారాన్ని చెల్లిస్తుందా? అన్న ప్రశ్నకు శ్రీనెహ్రూపై సమాధానం ఇచ్చారు.

మిదలా సంఘటనపై ఆలోచనను పాక్ ప్రభుత్వానికి పంపినప్పుడు దుండగులను శిక్షింపవలసినదనే కోరబడింది గాని నష్టపరిహారం అడుగబడలేదనీ అందుకు కూడా పాకిస్థాన్ జవాబు రానేలేదనీ ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి సారతలీఖాన్ తెలిపారు-

అసలెన్ని సరిహద్దు సంఘటనలు నష్టపరిహారం అడిగారు, ఎన్నింటికి పాకిస్థాన్ ఇచ్చింది తెప్పవలసినదిగా హాన్.వి. కామత్ ప్రశ్నించారు.

దీనికి ప్రధాని నెహ్రూ జవాబిస్తూ ఇప్పటివరకూ యీసంఘటనలతల్లడిల్లినవన్నాలవారూ పని చేయాలి గాని ఎవ్వరూ నష్టపరిహారం ఇవ్వలేదనీ యీనష్టపరిహారాన్ని గూర్చి ఒకటి రెండుసార్లు ఇండియాయే హెచ్చరించిందిగాని పాకిస్థాన్ అంగీకరించలేదనీ అన్నారు. మిదలా సంఘటనలో నష్టపడిన కుటుంబాలవారికి మామూలుగా భారతప్రభుత్వం సహాయంచేసిందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో మద్యనిషేధం

వచ్చేప్రభుత్వం నిర్ణయించబడ్డ సబబని శ్రీ రంగారెడ్డి

హైదరాబాద్, జూలై 24

ఈవేళ రాష్ట్ర శాసనసభలో ఎక్సయిజుమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు ఒకప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానమిస్తూ రాష్ట్రంలోని మరాట్వాడాప్రాంతం మద్యనిషేధంవిషయంలో కొత్తమహారాష్ట్ర ప్రభుత్వవిధానాన్ని అవలంబిస్తుందనీ కర్నాటకపోయే రాయచూరు గుల్బర్గాజిల్లాలు ఆప్రభుత్వపద్ధతిని నడుస్తాయనీ హైదరాబాదువిషయం కొత్తరాష్ట్రం ఏర్పడ్డతర్వాత ఆలోచించాలనీ ఎక్సయిజు సలహాసంఘ సమావేశంలో నిశ్చయింపబడిందన్నారు. సలహాసంఘంలో ఇరువురుతప్ప మిగిలినఅందరూ మద్యనిషేధాన్ని అంగీకరించారనీ, కొందరు క్రమంగా అయిదేళ్ళలో మద్యనిషేధంజరగాలనీ, ప్రభుత్వానికి నష్టం ఉండదు కనుక లిక్కర్ అమ్మకాన్ని నిషేధించాలని కొందరు లిక్కర్ అమ్మకం నిషేధిస్తే దొంగసారాయి తయ్యారీ అధికంఅవుతుంది గనుక దేశీ లిక్కర్ అమ్మకం యథారీతి సాగాలనీ కొందరు అభిప్రాయాలు వెల్లడించినారట- ఏమైనా మద్యనిషేధంపై నిర్ణయాన్ని వచ్చేప్రభుత్వం తీసికోవలసిందని అదేవరైక పద్ధతిని భావించవలసిందనీ శ్రీ రంగారెడ్డిగారు తెలిపారు.

రాష్ట్రాలబిల్లు చర్చకు 7 1/2 దినాలకేటాయింపు

పార్లమెంటు బిజినెస్ సలహా సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 24

రాష్ట్రాల పునర్విభజనబిల్లును క్షుణ్ణంగా చర్చించడానికి నేడు పార్లమెంటులో 45 గంటలు- 7 న్నర దినాలు- కేటాయిస్తూ నిర్ణయం జరిగింది. అవసరమైతే స్పీకర్ యీగడువును పొడిగించే అధికారంఉంది.

ఇతర రెండు బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లు విచారణకు 15 గంటలు బీహార్-బెంగాల్ బిల్లును పంచాయక్త సెలెక్టుకమిటీకి నివేదించడానికి గాను 6 గంటలు కేటాయించబడ్డాయి.

పార్లమెంటు బిజినెస్ సలహా సంఘం నివేదికను ప్రతిపక్షాలవారు సవరణ ప్రతిపాదిస్తూ రాష్ట్రాల బిల్లు పరిశీలనగడువు మరో 2½ గంటలు పెంచాలన్నారు గాని ఆసవరణ వీగిపోయింది.

ఈరాష్ట్రాల బిల్లు పరిశీలన విషయంలో ఏమాత్రం తొందరకూడదని శ్రీహెచ్-వి. కామత్ (పి ఎస్ పి), సదభారత పటాన్ని తయారుచేయడంలో జరిగే యీ ఆలస్యం చర్చలకు తగిన గడువు ఉండాలని ఎస్.ఎస్. మోర్ (స్వ), చర్చలకు మరికొంత వ్యవధి ఉండాల్సిందేనని ఎం. ఎస్ గురుస్వామి (పి.ఎస్.పి.) కోరారు.

మాతో ఏకీభవించనివారికి నచ్చజెప్పడానికి యీచర్చలు ఒక్కటే యిక మిగిలిన దారి అనుకోయింపుకైనా రాష్ట్రాల బిల్లు చర్చకు వ్యవధి కనీసం 60 గంటలుండాలని శ్రీఎస్.ఎం. గాడ్గిల్ సూచించారు.

ఈవిషయమై ప్రధాని నెహ్రూ జోక్యం కల్పించుకొని రాష్ట్రాల బిల్లుపై చర్చకుగాను ప్రభుత్వంసూచించిన వ్యవధి పూర్తిగా ఆలోచించబడి పొందబడినదనీ చివరకు 45 గంటలుగా నిర్ణయింపబడిందనీ తెలిపారు. ఈ రాష్ట్రాల బిల్లుపై చర్చను పరిమిత పరిచాలని ప్రభుత్వం భావించడం లేదు అయినా అనవసరపు తీవ్రవిధేయాలకు ఆలవాలమయ్యే చర్చలకు తావుండదు. అని కూడా నెహ్రూ అన్నారు.

ప్రావిడెంట్ ఫండ్ చట్టం

ఇండోర్, జూలై 23

జూలై 31వ తేదీనుండి మధ్యభారత్‌లోని దాదాపు అయిదువేల ఫ్యాక్టరీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ చట్టం వర్తించగలదు- భారత ప్రభుత్వం ఈ చట్టాన్ని ఆగస్టు మాసం నుండి విస్తరించుతున్నందువల్ల పూర్తి దేశంలో అదనంగా 14 వేల ఫ్యాక్టరీలకు చెందిన అయిదు లక్షల కార్మికులు లాభం పొందగలరు.

ఇంతవరకు ఈ చట్టం 39 మందికి ఆరు పరిశ్రమలే వచ్చినవి. 16 లక్షల మంది కార్మికులే (2200 ఫ్యాక్టరీల) దీనివల్ల కలిగే ప్రయోజనాల అనుభవించేవారు.

కొత్త మధ్యప్రదేశ్

7 కమీషనర్ల డివిజన్లుండాలని నిర్ణయం

నాగపూర్, జూలై 24

నూతన మధ్యప్రదేశ్ రాష్ట్రంలో మంత్రులు ప్రకటించిన్లు అనుగాక 7 కమీషనర్ల డివిజన్లు ఉండాలని నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిర్ణయించారు. నూతన రాష్ట్రంలో మొత్తం 43 జిల్లాలుండాలని ముఖ్యమంత్రులు నిర్ణయించారు

7 కమీషనర్ల డివిజన్లు రాయిపూర్, బిలాస్‌పూర్, జబల్‌పూర్, సాగర్, ఇండోర్, గ్వాలియర్- భోపాల్‌లలో ఏర్పాటుచేయబడుతాయి

నూతన మధ్యప్రదేశ్ రాష్ట్రంలో విలీనంకావలసిన నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తిరిగి ఆగస్టు 2,13 తేదీలలో ఇండోర్‌లో సమావేశమవుతారు.

[redacted] మంత్రి [redacted]గో వివరణ

కొత్తఢిల్లీ, జూలై 23

[redacted]వ్యతీయ పంచవర్ష ప్రణాళిక [redacted] దళసరి వాడకం 18.5 గజాలని తాత్కాలికంగా నిర్ణయించబడింది. సాలీనా 100 కోట్ల గజాల వస్త్రాలు ఎగుమతి చేయబడతాయి- వీటన్నింటికీ 840 కోట్ల గజాల వస్త్రాలు తయారు కావాలి-ప్రస్తుతం 670 కోట్ల గజాలు ఉత్పత్తి అవుతున్నది. పోతే, 170 కోట్ల గజాలు అదనంగా ఉత్పత్తి కావాలి." అని నిత్యవాడుకం వస్త్ర పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో భారత ప్రభుత్వ వస్త్రవిధానాన్ని వివరిస్తూ లోక్‌సభలో ఈ మధ్యచేసిన ప్రకటనలో వెల్లడించారు.

అదనంగా ఉత్పత్తి కావల్సిన 170 కోట్ల గజాలలోను 35 కోట్ల గజాలు మిల్లు పరిశ్రమకు కేటాయించబడింది- ఈ మొత్తం ఎగుమతులకు వినియోగించబడుతుంది- 1955 లో 69 కోట్ల 27 లక్షల గజాల వస్త్రాలు ఎగుమతి చేయబడ్డాయి అని చెప్పారు మంత్రి శ్రీ కనుంగో.

ఆ ప్రకటనలో యింకా యిలా [illegible]- చేనేత పరిశ్రమకు 100 కోట్ల గజాలు కేటాయించబడింది- అందులో 80 కోట్లగజాలు మిల్లు నూలు తోను, 30 కోట్ల అంబర్ చరఖా నూలుతోను తయారు కావాలి. మరొక 20 కోట్లగజాలు చేనేత పరిశ్రమలో పరవస్త్రాలద్వారా తయారు చేయబడుతుంది.

.....

పిల్లల ఆహార [illegible]దారముల ఉత్పత్తి

నీలగిరిలో ఫ్యాక్టరీ స్థాపనకు అవకాశం

మద్రాసు, జూలై 23

రు- 12 లక్షల వ్యయంతో నీలగిరిలో పిల్లలకొరకై సులభంగా జీర్ణమయ్యే ఆహార పదార్థముల ఉత్పత్తికై ఒక ఫ్యాక్టరీ ఏర్పరచబడగలదని వ్యవసాయమంత్రి ఎం- భక్తవత్సలం ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలిపారు- వీరు బ్రిటన్ తదితర దేశాలలో దీర్ఘకాలంపనిచేసి నిన్ననే ఇక్కడికి చేరుకున్నారు.

భక్తవత్సలాన్ని మీనంబాకంవిమానాశ్రయానికివచ్చి గవర్నర్ శ్రీ ప్రకాశ్ రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, గ్రామీణ ఆర్థికమంత్రి వి-పి- రామేశ్వరన్ ప్రభృతులు ఆహ్వానించారు.

...—

లక్నోలో డిజైన్ల కేంద్రం

చేతి ఉత్పత్తుల కొరకై

కొత్తఢిల్లీ, జూలై 23

చేతితో తయారుచేయు సామానులకు చేనేత ఉత్పత్తులకై డిజైన్లు తయారుచేయు కేంద్రం లక్నోలో ఒకటి ఏర్పరచబడుతున్నది. ఇట్టి ప్రాంతీయ కేంద్రాలు ఈవరకే బొంబాయి, బెంగుళూర్, కలకత్తాలలో కలవు. ఢిల్లీలో కూడా ఇట్టి కేంద్రం ఒకటి సంక్షిప్త స్వరూపంలో ఉన్నది.

ఈ కేంద్రములు ప్రతి ప్రాంతములో అక్కడి డిజైన్ల అభివృద్ధిపరచడమేకాక క్రొత్త డిజైన్లు తయారు చేయగలవు- మద్రాసుకు సమీపంలో గల మహాబలిపురంలో కూడా ఒక కేంద్రం డిజైన్లు తయారీకి ఏర్పరచబడగలదు.

ప్రతిపక్షంలేని పెప్సు విధానసభ

న్యూఢిల్లీ, జూలై 24

నేడు పాటియాలాలో ప్రారంభమైన పెప్సుశాసనసభలో ప్రతిపక్షం లేదు. మొత్తం ప్రతిపక్ష సభ్యుల సంఖ్య 9 మంది. వారిలో ఐదుగురు అకాలీ, నలుగురు కమ్యూనిష్టులు. 60 మంది సభ్యులుగల సభలో కాంగ్రెసుకు 47 సంఖ్యాబలం ఉంది.

సర్దార్ జ్ఞానసింగ్ రేతీ వారాలా కాంగ్రెసులో చేరడానికి నిర్ణయించినందున ఈ పార్టీబలం పై విధంగా మారింది.

[redacted] సంగి ఆషాఢ బ॥ విదియ
ఉ. 7-32 ధ. మ. 3-11
రా. వ. 11-7 మొ; 15-43 వరకు.

ఆనంద మార్గము

దేహాత్మలను వేరు జేసే ఉపాయమును కనిపెట్టండి. ప్రగతి అందులోనే వున్నది. ఈ పని అతి కఠినమని నేనెరుగుదును. కాని దాని ఫలం గొప్పది. ఆత్మపాదములను బంధించు దేహమను శృంఖలమును త్రెంపగలిగినచో, ఆనందమును అనంతముగా అనుభవించగలము.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3286
1956 జూలై 25
బుధవారము

పంచశీల విజయము

సుమారొక నెల రోజులు విదేశాలలో పర్యటన గావించి భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ స్వదేశమునకు తిరిగి వచ్చినారు. భారత విదేశాంగ నీతిని దిద్దితీర్చుటలో ప్రధాన మంత్రికి సర్వవిధముల సహకరించుచున్న ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌గారు గడచిన నెలలో ఆయిరోపా మరియు ఆఫ్రికా రాజ్యాలలో పర్యటన గావించి వచ్చినారు. ఈ ఉభయులు ఆయిరోపా, ఆఫ్రికా రాజ్యాలలో పర్యటన గావించిన సందర్భమున భారత విదేశాంగ శాఖలో మంత్రిగా నున్న శ్రీ కృష్ణమీనన్‌గారు అమెరికాలో వివిధ రాజ్యాల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపియున్నారు. ఈ విధముగా గడచిన ఆయిదారు వారాలు మిక్కిలి ముఖ్యమైనవని చెప్పవచ్చును. ఎక్కడ పర్యటించినప్పటికిని, ఎవరితో సంప్రదించినప్పటికిని, ఏ సభలో ఉపన్యసించినప్పటికిని, యీ ముగ్గురు ఉద్ఘాటించినది ప్రపంచ శాంతియొక్క ఆవశ్యకతయే యని మనము గమనించవలసియున్నది. అణుశక్తి నిషేధమునుగూర్చి యీ ముగ్గురు తమ ప్రసంగాలలో నొక్కి చెప్పియున్నారు. భారతదేశము యొక్క విదేశాంగ నీతికి మూలకందమైన పంచశీల సిద్ధాంతమును యీ ముగ్గురు నాయకులు ప్రపంచ దేశాలకు చక్కగా వివరించి యున్నారు. వివిధ దేశాలలో వీరికి జరిగిన గౌరవ సన్మానములు ప్రపంచములో భారత విదేశాంగ నీతి యెడల వ్యాపించుచున్న హర్షామోదములకు చక్కని తార్కాణము.

భారత విదేశాంగ నీతికి రూపురేఖలు దిద్దిన త్యాగమూర్తి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ. భారత దేశమునకు స్వాతంత్ర్యము రాకముందు అఖిలభారత కాంగ్రెస్ మహాసభలలో విదేశాంగవిధానమును నిర్ణయించుటలోను, తీర్మానాలు రచించుటలోను శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రముఖ పాత్ర వహించి యుండిరి. విదేశ వ్యవహారాల విషయమున గాంధీజీ మొదలైన పెద్దలు మొదటినుండియు శ్రీ నెహ్రూమీదనే ఆధారపడి, ఆయన అభిప్రాయాలనే బలపరచిన సంగతి కాంగ్రెస్ చరిత్ర నిరూపించు చున్నది. గడచిన కొన్ని దశాబ్దాలలో అనధికారరీత్యా మరియు ఇటీవల అధికారరీత్యా మన విదేశాంగ విధానమును దిద్ది తీర్చుచున్న శ్రీ నెహ్రూయొక్క చిరకాలఆదర్శము జగత్కల్యాణము. ఈ ఆదర్శసాధనకొరకు ఆయన యిటీవల గావించిన పర్యటన చాలమట్టుకు ఉపకరించినదని చెప్పవచ్చును.

ఈసారి కామన్వెల్తు ప్రధానుల సమావేశములలో శ్రీ నెహ్రూ అభిప్రాయాలు అధికప్రాధాన్యము పొందినవి. అనేక వ్యవహారాలలో ఇంగ్లండు ప్రధాని మరియు భారత ప్రధాని ఏకకంఠముతో మాట్లాడుటజరిగినది. తరువాత శ్రీ నెహ్రూ ఐర్లండు, జర్మనీ, ఫ్రాన్సు, యుగోస్లావియా, ఈజిప్టు మొదలైన దేశాలకు వెళ్ళి ఘన సన్మానములను పొందియున్నారు. యుగోస్లావియాలో ఈజిప్టు అధ్యక్షుడైన జనరల్ నాసర్ మరియు యుగోస్లావియా అధ్యక్షులైన మార్షల్ టిటోలతో శ్రీ నెహ్రూ దీర్ఘమైన సంప్రదింపులు జరిపియున్నారు. నేటి అంతర్జాతీయ రాజకీయాలలో యీ ముగ్గురి అభిప్రాయాలు చాలమట్టుకు ఒకవిధముగా నున్నవి. ప్రపంచ శాంతి యీ ముగ్గురి ఆదర్శము. పంచశీల సిద్ధాంతమును యీ ముగ్గురు అంగీకరించి యున్నారు.

ఈ విధముగా విదేశాలలో తమ పర్యటనను దిగ్విజయముగా ముగించుకొని వచ్చిన శ్రీ నెహ్రూ కృషిని భారత దేశమువలెనే సకల ప్రపంచము హర్షించి బలపరచుచున్నది. భారత ప్రజలకు ప్రియనాయకుడు శ్రీ నెహ్రూ. ఆయన తన జీవితమును పూర్తిగా దేశసేవకు అంకితము గావించి యున్నారు. ఆ త్యాగమూర్తియొక్క స్వార్థరహితమైన కృషిని దేశీయులందరు బలపరచుచున్నారు. భారత ప్రజలయొక్క యే కాక సకల ప్రపంచ ప్రజలయొక్క బలము కూడ ఆయన వెనుక కలదని, గడచిన నెలరోజులలో శ్రీ నెహ్రూ పర్యటన నిరూపించు చున్నది. విశ్వశాంతి సాధనకు శ్రీ నెహ్రూ పర్యటన మంచి వాతావరణము కలుగజేసినది. ఇది పంచశీల సిద్ధాంతము యొక్క విజయమని చెప్పవచ్చును.

బ్రియోని ప్రకటనకు చౌ ఎన్ లై హర్షం

పెకింగ్, జూలై 24

చైనా ప్రధాని చౌఎన్‌లై యుగోస్లేవ్ ప్రెసిడెంట్ టిటో, ఈజిప్టు ప్రెసిడెంట్ నాసర్, భారత ప్రధాని నెహ్రూల బ్రియోని ప్రకటనను నేడు అభినందించారు.

చైనాలోని ఈజిప్టు వ్యాపార కార్యాలయాధికారి యిచ్చిన విందులో ప్రసంగిస్తూ బ్రియోనీలో యిటీవల జరిగిన మూడు దేశాల అధినేతల సమావేశ విజయానికి సంతృప్తి ని ప్రకటించారు. భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ కూడ ఈ విందులో పాల్గొన్నారు.

జాతీయ సైనిక విద్యార్థి దళ సేవా శిబిరం

న్యూఢిల్లీ, జూలై 24

రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ సైనిక విద్యార్థి దళ వ్యవహారాల డైరెక్టరు కార్యాలయం వారు యీ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబరు నెలలలో నాలుగు సహాయ సైనిక విద్యార్థి దళ సేవా శిబిరాలను నిర్వహించనున్నారు. మూడు 60 మంది అధ్యాపకులు, 1300 మంది సహాయ సైనిక దళ విద్యార్థులు యీ శిబిరాలలో 10 రోజులపాటు నిర్మాణ కార్యకలాపాలలో తీవ్రమైన శిక్షణ పొందుతారు. పైన పేర్కొన్న నాల్గు శిక్షణ శిబిరాలలోను, పంజాబులో రెండు, పెప్సూలో ఒకటి, తిరువాన్కూరు-కొచ్చిన్‌లో ఒకటి నెలకొల్పబడతాయి. ఈ నాలుగు కేంద్రాలు జాతీయ వికాస లేక సమాజ వికాస కార్యక్రమం అమలు జరుగుతున్న ప్రాంతాలలోనే నెలకొల్పబడతాయి.

జోనల్ కౌన్సిళ్లు రాష్ట్రాలు కావాలి

అప్పుడే అవి సరిగా పని చేయ గలవని శ్రీ గిరి

ఆగ్రా, జూలై 24

ప్రతిపాదిత జోనల్ కౌన్సిళ్ళను ఐదేండ్ల కాలంలో జోనల్ రాష్ట్రాలుగా మార్చకుంటే అవి పనిచేయజాలవని మాజీ కార్మిక మంత్రి శ్రీ వి.వి. గిరి నేడిక్కడ హెచ్చరించారు.

నిన్న ఢిల్లీ నుండి యిక్కడికి వచ్చిన శ్రీగిరి ఇండియాలో ప్రస్తుత పరిస్థితులపై దయాల్‌బాగ్ కళాశాల విద్యార్థులసమావేశంలో ప్రసంగిస్తూ సంకుచిత భావాలను విడనాడవలసిందిగా ఉద్బోధించారు. ప్రతివారు భాషారాష్ట్రాల భావంతోనే ఆలోచించక భారతదేశం మాతృదేశంగా భావించాలని ఆయన అన్నారు.

సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణమే దేశపు ఆశయమని భావాన్ని ప్రస్తావించి ప్రపంచ రాజ్య స్థాపనే నిజమైన ఆశయం కావాలని శ్రీగిరి అన్నారు. విశ్వశాంతి సుస్థిరంఅయ్యేవరకూ, ప్రజాస్వామ్య వర్ధతులు అనుసరింపబడే వరకూ ప్రపంచం తనవిధంగా మనలేదని ఆయనన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రపంచ ప్రభుత్వ ఆధ్యాతనుస్వీకరించి ప్రతిచిన్న దేశానికీ స్వాతంత్ర్యాన్ని గ్యారంటీ చేసే ధైర్యాన్ని ప్రదర్శించాలని ఆయన అన్నారు.

నేపాల్‌లో రాష్ట్రపతి పర్యటన

ఖాట్మండు, జూలై 24

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఈసంవత్సరం అక్టోబరు నెలలో నేపాల్‌లో పర్యటిస్తారని నేడిక్కడ అధికారికంగా తెలియవచ్చింది.

ప్రధాని నెహ్రూకూడ వచ్చే సంవత్సరం ఖాట్మండులో పర్యటిస్తారని తెలుస్తున్నది.

ఆకులుతినిజీవిస్తున్న పజలు

అలహాబాద్, జూలై 24

పశ్చిమ యూ-పి- లో వర్షాలు, వరదలు ఎక్కువై పంటలు నాశనం అవుతుండగా తూర్పు యూ-పి- మీర్జాపూర్ జిల్లా రుధీ మున్నగు కొన్ని గ్రామాలలోని ప్రజలు క్షామానికి గురైయై చాకార్ మున్నగు ఆకులనుతిని జీవిస్తున్నట్లు యిక్కడకు చేరినవార్తలు తెలియజేస్తున్నవి.

పశ్చగడ్డి ఎండిపోతున్నది పరిమలకలు, జొన్నపంటలుకూడ ఈ ప్రాంతంలో రాలిపోతున్నవని ఆ వార్తలు తెలుపుతున్నవి.

ఆంధ్రలో ప్రయాణీకుల బస్సు పరిశ్రమ

వెంటనే జాతీయం చేయాలని అభ్యర్థన

హైద్రాబాద్, జూలై 24

ఇంకా జాతీయం చేయబడని ప్రాంతములందు ప్రయాణీకుల రోడ్డు రవాణా విధానముల వెంటనే జాతీయం చేయాలని ట్రాన్స్‌పోర్టు వర్కర్ల ప్రాంతీయ మహానభ అపీల్ చేసినది.

ఈ మహానభకు హైద్రాబాద్, మైసూర్ మహారాష్ట్ర ట్రాన్స్‌పోర్టు వర్కర్లు హాజరయినారు. ఉద్యోగ పరిస్థితులు, రిక్రూటుమెంట్ విధానము, ఈపరిశ్రమను జాతీయం చేయటలో సమైక్యమైన విధానము తీసుకుంటు విమర్శింపబడినది. మైసూర్ మరియు మహారాష్ట్రములకు బొంబాయి రాష్ట్రంనుండి మార్చబడే ప్రాంతాలందు ట్రాన్సుపోర్టుసర్వీస్ యథాతథంగా ఉంచబడుతున్నవి. హైద్రాబాదురాష్ట్రంలోనే ప్రయాణీకుల / రోడ్డు ట్రాన్సు పోర్టు సర్వీస్ పూర్తిగా జాతీయం చేయబడినది. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణములో మాత్రమే ఈ విధానమును ఉంచిన ఈ పరిశ్రమ నష్టదాయకముగా ఉండగలదు. అందువల్ల పూర్తి ఆంధ్ర దేశములో ట్రాన్సుపోర్టు సర్వీసును జాతీయం చేయవలెను.

నూతన రాష్ట్రములలో రవాణా సర్వీసుల వెంటనే పునర్నిర్మాణం చేయవలసి ఉన్నది. సరిసమానమైన వేతనాలు ఉద్యోగపరిస్థితులు ఉండాలని రిట్రెంచ్‌మెంట్లు ఉండగూడదని, ఇందు పనిచేయువారికి వారి ఇష్టమైన ప్రాంతముల ఎన్నుకొనే అవకాశాలు ఉండాలనీ ఈ సభలో కోరబడినది.

నూతన మధ్య ప్రదేశ్ రాష్ట్రం

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎన్నిక

నాగపూర్, జూలై 23

సమైక్యమవుతున్న మధ్యప్రదేశ్ మధ్య భారత్, వింధ్య ప్రదేశ్ భోపాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ముఖ్యమంత్రి రవిశంకర్ శుక్లా వసతి గృహంలో సమావేశమై నూతన మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి పోలీసు ఇనస్పెక్టర్ జనరల్‌గా కె. ఎఫ్. రుస్తుంజీని నియమించుటకు నిర్ణయించారు. భారత ప్రభుత్వం రుస్తుంజీ రాష్ట్ర ప్రభుత్వ సర్వీసునుకై విడుదల చేయుటకు అంగీకరించినది.

తిలక్ స్మారక కమిటీ

రాష్ట్రపతిచే రు. వెయ్యి విరాళం

కొత్త ఢిల్లీ, జూలై 23

లోకమాన్య బాలగంగాధర తిలక్ శత తమ స్మారక కమిటీకి అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వేయిరూపాయల విరాళాన్ని ఇచ్చారు.

ఈ స్మారక కమిటీ అధ్యక్షులు హెచ్. బి. ఛిడే ఢిల్లీకి ప్రత్యేకంగా రాష్ట్రపతి ఆశీర్వాదాలను పొందటానికై ఇక్కడికి వచ్చారు.

దక్షిణ వియత్‌నామ్ ప్రవర్తన

సోవియట్ యూనియన్ విమర్శ

మాస్కో, జూలై 23

ప్రస్తుత పరిస్థితులలో ఇండో చైనాలో జనరల్ ఎన్నికలజరిగే వీలులేదని దక్షిణ వియత్‌నామ్ తెలుపుతున్న అభ్యంతరముల సోవియట్ యూనియన్ కిరస్కరించినది-

దక్షిణ వియత్‌నామ్ అధికారులు ఉత్తర వియత్‌నామ్‌తో పూర్వపు ఒప్పందాన్ని అనుసరించి జనరల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడంలేదు. ఈ విషయమై ఉత్తర వియత్‌నామ్ పలుమారులు జెనీవా మహానభకు చైర్‌మెన్‌లను బ్రిటన్ సోవియట్ యూనియన్‌లకు ఆక్షేపణల తెలిపినది.

భూకంప బాధితులకు సహాయం

బొంబాయి హౌమనివారక కమిటి నిర్ణయం

బొంబాయి, జూలై 23

కచ్‌లో భూకంపమునకు గురి అయిన అంజార్ ప్రాంతమునకు డాక్టర్లు, నర్సుల బృందాన్ని ఒకటి పంపుటకు బొంబాయి హ్యూమనివారక కమిటి నిశ్చయించినది. ఈ భూకంపంవల్ల దాదాపు పందమంది చనిపోయి ఆస్థిప్రాణాలకు చాలా నష్టం కలిగిన సంగతి తాజాకులు ఎరుగుదురు.

ఈ కమిటి కార్యదర్శి మనుభాయ్ భిమానీ తాము భూకంపంవల్ల నష్టపడినవారికై సహాయకార్యక్రమాలు నత్వరమే ప్రారంభింపదలుస్తున్నామని, ఉదారులంతా సహాయపడాలని ప్రకటించారు.

రాజస్థాన్‌లో దొంగల ముఠా

ఘర్షణలో ఒక డి. వై. ఎస్.పి. మృతి

జైపూర్, జూలై 23

పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ జగన్నాథశర్మ బందిపోటు దొంగల ముఠాతో జరిగిన నాలుగు గంటల ఘర్షణలో మరణించాడు. ఇంకా ఒక పోలీస్ కాన్స్టేబుల్‌కు తీవ్రంగా గాయాలు తగిలినవి. జైసాల్మార్ వద్ద విజయసింగ్ అను అతని దొంగల ముఠాకు వీరికి ఘర్షణ జరిగినది. పాకిస్థాన్ ప్రాంతంలో ఈ దొంగల ముఠా ఇంత కాలం ఉండి ఇప్పుడు రాజస్థాన్ యొక్క జైసాల్మార్ బికనీర్ నాగౌర్ జిల్లాలలో దోపిడీచర్యల కొనసాగిస్తున్నది.

భారత సేవక సమాజానికి విరాళాలు

గాంధీభవన్ ఆడిటోరియంలో మూడురోజుల వినోద కార్యక్రమం

హైద్రాబాదు, జూలై 24

భారతసేవక సమాజ అధ్యక్షులగు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తిని అనుసరించి తీసికాళులన్నీ విరాళముల ప్రోగుచేయు వారమును ప్రారంభించినవి. భారత సేవక సమాజ హైద్రాబాద్ శాఖ ఈ సందర్భంలో గాంధీభవన్ ఆడిటోరియం నందు వినోద కార్యక్రమములు ఏర్పాటు చేయబడినవి. ఆగస్టు మూడవ తేదీన అఖిలభారత ఖ్యాతిగల భీమ్‌సేన్ జోషి హిందుస్థానీ సంగీతాన్ని పాడుతారు- మరునాడు శ్రీమతి వసంత కుమారి కర్నాటకసంగీతాన్ని పాడుతుంది. ఆగస్టు 5వతేదీన శ్రీమతి కె. ఎం. పణిక్కర్ ఆమె బృందం భరతనాట్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ మూడు రోజులూ కార్యక్రమం సాయంత్రం 6-30లకు మొదలవుతుంది. టికెట్లు ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్ లోని భారతసేవక సమాజ కార్యాలయం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని ఎగ్జిబిషన్ క్లబ్, పాహారా ఉస్మాని లోని అమృతనివాస్, సికింద్రాబాదు రాష్ట్రపతి రోడ్‌పై గల కింగ్స్ సేల్ స్టోర్స్‌లో లభిస్తాయి

...—

ఢాకాలో కర్ఫ్యూ

ఆగస్టు 1వ తేదీన ప్రవేశ పెట్టబడునని సూచన

ఢాకా, జూలై 24

జూలై 24వ తేదీన మిలటరీ అధికారులు నగర రేషనింగ్ రేషన్ కార్డులు చనిపోయిన వారి రేషనింగ్ కార్డులను పరిశీలించడానికి యింటింటికి వెళ్ళనున్న సందర్భంలో ఆగస్టు 1వ తేదీన నగరంలో కర్ఫ్యూ ప్రవేశ పెట్టబడ గలదని తెలుస్తున్నది.

ఢాకా (ఆహార) అడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్ విడుదలచేసిన ప్రకటన ప్రకారం చాలమంది వద్ద ఇట్టి దొంగరేషన్ కార్డులున్నవి.

.....

పాలీబండగొలిపూరా ప్రజల అవసరాలు

నగర మేయర్‌కు నివేదన

హైద్రాబాదు, జూలై 24

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని యు-సి-సి- పార్టీనాయకుడు మనోహర్‌రాజ్ సక్సేనా నిన్న మేయర్ కిషన్‌లాల్‌ను కలసి పాలిబండా ఆ పరిసర ప్రాంతాలను చూపించారు- ఆ బస్తీ ప్రజల అవసరములు వారికి తెలిపారు- ఈ ప్రాంతమందు ముఖ్యంగా హరిజన బస్తీలలో నల్లాలు పాయిఖానాలు స్నానశాలలు లేవని గాలిపూరాలో ఒక శాశ్వతమైన మార్కెట్ నిర్మించాలని కోరారు-

మేయర్ ఈ విషయాలనన్నింటిని సాకల్యంగా విని అవసరమైన సహాయం చేయుటకు వాగ్దానం చేశారు.

.....

గాలిగూడా చమన్‌లోగల పాత బస్‌డిపోవద్దగల తెలంగాణా మాలసంఘ కార్యాలయంలో 25వ తేదీ సాయంత్రం 6 గంటలకు దీని కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

దేశముఖ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

ప్రధాని నెహ్రూచే ఆర్థికశాఖ నిర్వహణ

న్యూఢిల్లీ, జూలై 24

కేంద్రార్థికమంత్రి శ్రీ సి.డి దేశ్‌ముఖ్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. ప్రధాని నెహ్రూ నేటినుండి ఆ శాఖను కూడ నిర్వహిస్తారని నేడు అధికారికంగా ప్రకటించబడింది.

రాష్ట్రపతి భవనంనుండిజారీచేసిన పత్రికా ప్రకటనలో యిలా ఉంది: "రాజ్యాంగం లోని ఆర్టికల్ 75 క్లాజు 2 క్రింద రాష్ట్రపతి మంత్రి పదవికి శ్రీ దేశ్‌ముఖ్ ఇచ్చిన రాజీనామాను విచారంతోఆమోదించారు.'

ఢిల్లీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం

న్యూఢిల్లీ, జూలై 24

ఢిల్లీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘ నూతన కార్యవర్గం నిన్న సాయంత్రం యిక్కడ సమావేశమైఆనంద జైన్‌ను ఉపాధ్యక్షుడుగా, శ్రీ ఎ. రాఘవన్, నతీశ్ కాక్ శ్వానాలను కార్యదర్శులుగా ఎన్నుకొన్నది.

సికింద్రాబాద్‌లో రిక్షాల ప్రవేశం

అనుమతించాలని పౌరసంఘ అభ్యర్థన

సికింద్రాబాద్, జూలై 24

సికింద్రాబాద్ పౌరుల సివిక్ సొసైటీ సికింద్రాబాద్ "ఎ" వార్డు నల్లగుట్టలో సంగీతకచేరీని ఏర్పాటు చేసింది. శ్రీ నిత్యానందం అధ్యక్షత వహించారు. శ్రీమతి కుమారి పార్థన గీతం పాడింది. ప్రధాన కార్యదర్శి శ్రీ కంచెర్ల నారాయణస్వామి గారు సికింద్రాబాద్ మునిసిపల్ ఆవరణలో రిక్షాల ప్రవేశానికి ఆమోదించాలని అభ్యర్థిస్తూ తీర్మానం ఆమోదించబడింది. సికింద్రాబాద్‌లో పురమందిరాన్ని నెలకొల్పాలని కూడ ఆయన అభ్యర్థించారు. రిక్షాలను సికింద్రాబాద్‌లో ప్రవేశింపజేయాలని గోలకొండపత్రిక, దక్కన్ క్రానికల్, ముషీరాదర్పణ్, హమారా ఎద్దాం మున్నగు పత్రికలు గైకొన్న శ్రద్ధను ఆయన ప్రశంసించారు.

హైద్రాబాదు రాష్ట్ర రిక్షా పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రహమత్‌ఆలీ మధ్యతరగతి ప్రజల ప్రయాణానికి చౌకపద్ధతిఅయిన రిక్షాలను సికింద్రాబాదులో ప్రవేశపెట్టే మూలాలకు ప్రస్తావించారు. శ్రీ కె-ఎస్- ప్రసాద్ కూడ ఈఅంశంపై ప్రసంగించారు. రిక్షాలకు ఎట్టిఅభ్యంతరమయినా ఉన్నదాఅని సమావేశ అధ్యక్షుడు ప్రశ్నించారు. కాని ఎవరూ వ్యతిరేకించలేదు. ఆతరువాత సికింద్రాబాదులో రిక్షాలను ప్రవేశపెట్టనివ్వాలని,పురమందిరాన్ని నిర్మించాలని అభ్యర్థిస్తూ ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించబడింది. నల్లగుట్ట 'ఎ' వార్డుపౌరులు పై అభ్యర్థనలతో ఒక మెమోరాండంను మునిసిపల్ కమీషనర్‌కు, హోంమంత్రి, స్థానికస్వపరిపాలనామంత్రి, మేయర్ డిప్యూటీ మేయర్‌కు పంపించారు.

అల్జీరియా దినోత్సవం

హైద్రాబాద్, జూలై 24

జూలై 27వ తారీకున మక్కా-మదీనాలో శుక్రవారం ప్రార్థన తరువాత 'అల్జీరియాదినోత్సవం' జరుగుతుంది.

శ్రీ మౌలానాదివాన్ ఇనాయత్ అలీ, శ్రీ భాజా మొయినుద్దీన్, శ్రీ అనీసుద్దీన్ అహమద్ మొదలైనవారు ఉపన్యసిస్తారు.

అస్వాన్‌డామ్ సహాయ నిరాకరణ సామ్రాజ్య వాదుల కొకసాకు

బ్రిటన్-అమెరికాలు ఈజిప్టు విదేశాంగ విధానాన్ని సహించకచేసినపన్నాగమని అక్కడి రేడియో భోగట్టా

కైరో, జూలై 23

బ్రిటన్-అమెరికా దేశాలు అకస్మాత్తుగా అస్వాన్‌డామ్ నిర్మాణం కొరకు చేయవలసిన సహాయాన్ని నిరాకరించడంలో గల ఉద్దేశం ఈజిప్టు దేశ విదేశాంగ విధానంపై ఒత్తిడి తేవాలనే ధోరణి తక్కువరకాటి కాదని నేడిక్కడ రేడియో ప్రకటించింది. అమెరికా ప్రభుత్వం ఆకస్మికంగా ఆర్థిక సహాయని రాకరణకు పూనుకొన్నందుకు వ్యక్తపరచిన అభిప్రాయాలు హేతువాద పూర్వకంగా లేవని ఇక్కడి రేడియో వ్యక్తపరచింది. గత సంవత్సరం మాప్రభుత్వం బాండుంగులో పాల్గొన్నందుకుగాను, సామ్రాజ్య వాదుల వలన విధానాలను విమర్శించినందుకుగాను, సామ్రాజ్యాధి నేతల ప్రణాళికలను భగ్నంచేయుటవల్ల మాప్రభుత్వ విధానాలను మార్చవలయుననే మిషచేత బ్రిటన్-అమెరికా రాజ్యాలు అస్వాన్‌డామ్ సహాయాన్ని నిరాకరించినవని రేడియో వార్త స్పష్టపరచింది. నిన్నగాక మొన్న బ్రియోని చర్చలలో మాప్రభుత్వాధినేత శ్రీ నాసర్, ఇండియా, యుగోస్లావియా అధినేతలతో కలిసి పాల్గొని శాంతియుత సహజీవన సిద్ధాంతాలను బలపరచుట గూడ బ్రిటన్-అమెరికా అగ్నిగుండాలలో ఘృతంపోసినట్లయిందని వేరే చెప్పనవసరంలేదు. బ్రిటన్-అమెరికా సామ్రాజ్యాలు ఎన్ని అవరోధాలు కల్పించినా మాప్రభుత్వం మాత్రం మా అంతరంగిక వ్యవహారాలలో సామ్రాజ్య వాదులజోక్యాన్ని సహించదు. అంతేకాదు మా ప్రభుత్వం శక్తివంచనలేకుండా శాంతి సౌభ్రాతృత్వాలను ప్రపంచ దేశాల మధ్య నెలకొల్పుటకు ప్రయత్నించగలదని రేడియో వార్త తెల్లడించింది-

స్థానికస్వపరిపాలనా సంస్థలు

సముచిత స్థానం లభించాలని శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ఆభ్యర్థన

బొంబాయి, జూలై 23

స్థానిక స్వపరిపాలనా సంస్థలకు పరిపాలనా వ్యవస్థలో సక్రమమైన స్థానం కల్పించేవరకూ, ప్రజాసామాన్యానికి సోషలిస్టు సాంఘిక వ్యవస్థ యొక్క ప్రయోజనాలు లభించవు. భారతదేశమంతటా మంచినీటి సప్లయి, పారిశుద్ధ్య పథకాలకు ఎక్కువ ప్రాముఖ్యమివ్వాలి. మురికివాడల నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి పరిశంసనీయమైనదనీ భారతప్రభుత్వ ఆరోగ్య మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ స్థానిక స్వపరిపాలనా వ్యవహారాల కేంద్ర సంస్థ కార్యవర్గం యొక్క ద్వితీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

శ్రీమతి అమృతకౌర్ తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు. గ్రామ పంచాయితీల కార్యదర్శులకు తదితర సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఒక సహాయానికి అవకాశం కల్పించాలని నేను ప్లానింగ్ కమిషన్‌ను పదేపదే అర్థిస్తున్నాను. కాని యింతవరకు అంతిమ నిర్ణయం ఏదీ జరుగలేదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద వివిధ రాష్ట్రాలకు కేటాయించిన మొత్తాలలోనే యీ కార్యక్రమాలు అమలు జరుపుకోవాలని ప్లానింగు కమిషన్ అంటున్నది.

బైసికిళ్ళ విడిభాగాల తయారీ

ప్రమాణాల నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 23

బైసికిల్ కాటన్ నిట్టలు, వాసెలు, స్పోకులు, స్ప్రీలు మొదలైన బైసికిళ్ల విడిభాగాలతయారీకి భారతప్రమాణీకరణసంస్థ ప్రమాణాలను నిర్ణయించి ప్రజాభిప్రాయ సేకరణకు పంపిణీ చేసింది. ఈ ప్రమాణాలను గురించి అభిప్రాయాలు తెలియజేయదల్చినవారు 1956 ఆగస్టు 25 లోగా "భారత ప్రమాణీకరణ సంస్థ, 10 యూనివర్సిటీ రోడ్డు, ఢిల్లీ - 8" అనే చిరునామాకు వ్రాయాలి.

రష్యాకు వలస వెళ్ళిన అమెరికన్‌లు

స్వదేశానికి రావాలని ఆకాంక్ష

శాన్‌ఫ్రాన్సిస్కో, జూలై 23

ఆర్మీనియా సోవియట్ రిపబ్లిక్‌లో నివశిస్తున్న రెండువందల మంది యునైటెడ్ స్టేట్సు పౌరులు తామున్నచోటికి స్వదేశమునకు తిరిగివచ్చుటకై తోడ్పడగలసిందిగా ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను కోరారు.

సోవియట్ యూనియన్ పర్యటన నుండి తిరిగివచ్చిన బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎరల్ స్మిత్ ఈ నమూనా రాన్ని వెల్లడి చేశారు. వీరంతా ఒకప్పుడు అమెరికన్ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు. కొన్ని సంవత్సరాల క్రితం సోవియట్ యూనియన్‌కు వలస వెళ్ళారు.



కిర్లోస్కర్
"కల్యాణ్"
విద్యుచ్ఛక్తి డిక్రాట్కేటర్
వ్యాపారస్తులకు మరియు నూనె ఫ్యాక్టరీలకు వేరు శనగ పొట్టు తీయుటలోను మరియు గంటకు 75/80 బస్తాల కాయలను నూనె తీయుటలోను చాలా ఉపయోగము.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్‌వాడి సౌత్ సతారా

పింగాణీదేశము ఉత్పత్తి చేయగల ఉత్కృష్టము



ప్రభాత్ ప్రొడక్ట్స్ కంపెనీ
నోబుల్ చెంబర్స్, పార్సీ బజార్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి.

విద్యార్థి రంగంలో ఎన్. యు. ఎస్. అవిరళ కృషి

శ్రీ నారాయణ కరణ్ రెడ్డి వివరణ

హైదరాబాద్, జూలై 23

జాతీయ విద్యార్థి సంఘం (ఉస్మానియా విశ్వవిద్యాలయ యూనిట్) అధ్యక్షుడు శ్రీ నారాయణ కరణ్ రెడ్డి నేడొక ప్రకటనలో జాతీయ విద్యార్థి సంఘం కార్యకలాపాల్ని దూషించిందంటే కొన్ని మూల సూత్రాల్ని వివరించారు. ఎన్. యు. ఎస్. వివిధ విశ్వవిద్యాలయ యూనిట్లలో విభేదాలున్నా మూల సూత్రాలు, విధానాల విషయమై ఏకీభావం ఉన్నదని ఆయనన్నారు. ఈ సూత్రాలు విద్యార్థులలో జాతీయ భావాన్ని, నిర్మాణ కృషిని పెంపొందించునని ఆయనన్నారు. ఎన్. యు. ఎస్. కు రాజకీయాలతో ప్రమక్తి లేదు. ఆసియా-ఆఫ్రికా విద్యార్థుల సమావేశ ఫలితంగా ఏర్పడిన క్లిష్ట పరిస్థితుల పట్ల ఎవరూ ఆందోళన పడవలసిన అవసరంలేదని ఆయనన్నారు. ఎన్. యు. ఎస్. స్థానిక శాఖ ఎంతో కృషిచేసింది.

భారత ప్రభుత్వ విద్యాశాఖ విద్యార్థి ప్రతినిధి వర్గాల్ని నిర్వహించింది భారతదేశ జాతీయ గౌరవానికి కళంకం లేకుండా సరియైన క్రమశిక్షణను పరిపోషించాలని శ్రీ రెడ్డి అన్నారు. తమ స్వార్థ ప్రయోజనాలకు విద్యార్థుల్ని వినియోగించుకొనరాదని ఆయన రాజకీయ నాయకుల్ని కోరారు. ఉన్నత పాఠశాలల విద్యార్థుల జాతీయ సంఘం ఆగస్టు చివరి వారంలో హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో రూపొందించబడుతుందని ఆయనన్నారు. ఎన్. యు. ఎస్. నిర్మాణ కార్యకలాపాలకు భారత యువక సమాజం కృషిచేయగలదని ఆయనన్నారు. భారత యువజన సమాజ యాజమాన్యంలో స్వతంత్ర దినోత్సవం రోజున యువజన సహకారోత్సవాన్ని నిర్వహించడానికి నిశ్చయించబడిందని ఆయనన్నారు.

అధిక వర్షాలవల్ల పంటలకు నష్టం

గుంటూరు, కృష్ణాజిల్లాలకు తోడ్పడాలని జి.సి.కొండయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 24

ఆంధ్ర పి-ఎస్-పి- కార్యకర్త జి.సి. కొండయ్య కృష్ణా, గుంటూరు జిల్లాలలో అధికవర్షాలవలన పంటలు చెడిపోయినవని రైతులు చాలా నష్టపడినారని ఆంధ్ర ప్రభుత్వం వెంటనే ఈజిల్లాలలోసహాయ కార్యక్రమాలప్రారంభించాలని ఒక విజ్ఞప్తిచేశారు.

ఈవర్షాలవల్ల పరిసరాలకు చాలా నష్టం కలిగింది. ఇవి వారాల కొలది నీటిలో మునిగిఉండడంవలన చెడిపోయినవి. అందువలన వేల ఎకరాలలో తిరిగి పైరు వేయవలసిఉన్నది. వేరుసెనగ ఆవాలపంటలకు చాలా నష్టం కలిగినది. పలుగ్రామాలలో చాలా గుడిసెలు కూలిపోవడమో కొట్టుకొని పోవడమో జరిగింది.

ప్రభుత్వం ఈపరిస్థితులగమనించి ఉదారంగా సహాయపడాలని అప్పులు ఇవ్వాలని భూమిశిస్తు వసూలును ఆపివేయాలని వీరు తమవిజ్ఞప్తిలో సూచించారు.

భారీవిద్యుత్పరిశ్రమల ప్రాజెక్టు

న్యూఢిల్లీ, జూలై 24

భారీ విద్యుత్పరిశ్రమల ప్రాజెక్టును నెలకొల్పే విషయంలో తొలి నమూనాలు కొంత వరకు పూర్తి అయ్యాయి. ముఖ్యంగా భూమిని స్వాధీన పరచుకోవడం, ముందు కట్టవలసిన కట్టడాల నిర్మాణం, సిబ్బంది సేకరణ సీరు విద్యుత్తు సరఫరా మొదలయిన భారీ విషయములో కొంతవరకు పనిసాగింది లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ వేసిన ప్రశ్నకు సమాధానంగా ఉత్పత్తి శాఖ మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఆర్-జి. డ్యూబే పై విషయాన్ని వెల్లడించారు ఉత్పత్తికి డిజైన్లను సాయిగ్రిని ఎంచుకోవడము కోసం ఒక ప్రతినిధివర్గం బ్రిటన్‌కు వెళ్ళిందనీ సలహా దార్ల వద్దనుండి శిక్షణగూర్చిన నివేదిక అందిందనీ, సమగ్రమైన ప్రాజెక్టు నివేదిక 1957 నవంబరులో అందగలదనీ ఆయన వివరించారు.

జపాన్, ఫిలిప్పైన్ దౌత్య సంబంధాలు

తిరిగి ప్రారంభమయిన వైనం

టోకియో, జూలై 24

జపాన్‌కు ఫిలిప్పైన్సుకు మధ్య రాయబారసంబంధాలు నేడు తిరిగి ప్రారంభించబడినవి.

ఫిలిప్పైన్సులో జపానుతొలి రాయబారిగా లోయిచిరో అసాకినియమించబడుతారట. టోకియోలో ఫిలిప్పైన్స్ తొలి రాయబారి లినోనెనియమించబడుతారు.

శ్రీ వైష్ణవ గ్రంథనిలయ 35వ వార్షికోత్సవము

హైదరాబాదు, జూలై 24

శ్రీవైష్ణవ గ్రంథనిలయ 35వ వార్షికోత్సవము 23-7-56 సోమవారము సాయంత్రము డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు డైరెక్టర్ (ఆర్కియాలజికల్ డిపార్టుమెంటు) గారి అధ్యక్షతను సీతారాంబాగ్ ఆవరణలో జరుపబడినది- అందు శ్రీ కందాళ రంగాచార్యులు ఉపన్యసించిరి.

రంగాచార్యులుగారు గ్రంథాలయావశ్యకతను గురించి వివరిస్తూ గ్రంథాలయములు చాల ప్రాచీన కాలమునుండి నడుచుచున్నవని నందా, తక్షశిల విశ్వవిద్యాలయములు, కాశ్మీరులోని శారదాపీఠము మొదలగునవి దానికి తార్కాణము లని తెలియజేసిరి. గ్రంథాలయములే మానవుని విజ్ఞాన భాండాగారములని, వాటిసేవకోసము యువకులు నడుముకట్టి పనిచేయవలసినదిగా ఉద్బోధించిరి.

అధ్యక్షులు తమ ఉపన్యాసములో ప్రాచీన కాలములోని గ్రంథాలయములకు నవీన కాలములోని గ్రంథాలయములకు గల భేదములను, వాటి అభివృద్ధిని గురించి వివరించుచు, భారత దేశములోని గ్రంథాలయములు పాశ్చాత్య దేశములలోని గ్రంథాలయముల కంటే చాలా వెనుకబడి యున్నట్లును, మనదేశములో గ్రంథముల సేకరణ, వాటి వ్యాప్తి విజ్ఞాన వ్యాప్తికి కావలసిన యత్నములు ప్రభుత్వము, ప్రజలుకూడా చాల తక్కువగా చేయుచున్నారని తెలిపిరి. కాన ప్రజలు ముందుకువచ్చి ప్రభుత్వమును ఒత్తిడిచేసి గ్రంథాలయాభివృద్ధికి తోడ్పడునట్లుగా చేయవలసినదని ఉద్బోధించిరి.

తదుపరి శ్రీ డి. నరసింహాచార్యులు, రాఘవాచార్యులు కావ్యగానము చేసిరి.

కార్యదర్శిగారి కృతజ్ఞతావందనములతో సభ ముగిసినది.

ఉజ్బెక్ నాటకశాలలో 'గంగాపుత్రిక' నాటక ప్రదర్శనం

తాష్కెంటు, జూలై 23

శ్రీ రవీంద్రనాథ్ టాగూరు రచించిన నవల "నౌకా భంగం" భారతీయ సారస్వతంలో ఒక ఉద్గ్రంథం. దీని ఆధారంగా రచింపబడిన "గంగాపుత్రిక" అనే కొత్త నాటకం, తాష్కెంట్‌లోని ఉజ్బెక్ ఖూజా అకాడెమిక్ డ్రామా థియేటర్‌లో మొదటి ప్రదర్శించబడింది.

భారతదేశ నాగజాతినమస్య

ప్రస్తుతపరిస్థితులపైవిచారాన్ని వెల్లడిస్తూ జనసంఘ ప్రకటన

కొత్తఢిల్లీ, జూలై 23

నాగపట్టణజిల్లాలోని మస్యపరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంపై భారతీయ జనసంఘ కార్యవర్గం తన విచారాన్ని వెల్లడిస్తూ ఒక తీర్మానాన్ని చేసినది. ప్రభుత్వం తన వద్దలకు ఈ నాగజాతి హరిజనమస్యను పరిష్కరించుకొనుటకు తీసుకొనకపోతే పరిస్థితులు ఇంకా అధ్వాన్నం కాగలవని, ఆస్సాం రాష్ట్రప్రభుత్వం లాగ క్రిందఉన్న ఈ జాతివారు ఎంతకు ఇంత అసంతృప్తులు కావలసిఉన్నదో ముఖ్యంగా కేంద్రప్రభుత్వం విచారించాల్సి ఉన్నదని ఈ తీర్మానంలో పేర్కొనబడినది- భారత యూనియన్ నుండి వైదొలగాలనే కాంక్ష వారిలో ఏర్పడటానికి దారితీసిన పరిస్థితుల విచారి చాలని కూడా ఇందుకోరబడినది.

ఇతర పార్టీలతో ఎన్నికల ఒప్పందం

ఒరిస్సాలోని గణతంత్ర పరిషత్తు నిర్ణయం

కటక్, జూలై 23

ఒరిస్సా శాసన సభలోని ప్రధాన ప్రతిపక్షమైన గణతంత్ర పరిషత్తు కార్యవర్గం కనీస కార్యక్రమంపై కొన్ని యితర పార్టీలతో ఎన్నికల ఒప్పందాన్ని చేసుకోవడానికి నిర్ణయించినది.

శ్రీయుతులు ఎన్. ఎం. మహంతి, ఎం. పి. శాస్త్రిధర్, సువకర్, ఎం. ఎల్. ఏ. గిరీష్ చంద్రరాయ్, ఎం. ఎల్. ఏ, లతో కూడిన కమిటీని ఈ సందర్భంలో యితర పార్టీలతో జరుపు చారాలు జరపడానికి కార్యవర్గం నిర్ణయించినది.

పాల ఉత్పత్తి కేంద్రాలు

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో హైదరాబాద్ ఆంధ్ర ప్రాంతములందు స్థాపన

న్యూఢిల్లీ, జూలై 23

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో హైదరాబాద్ ఆంధ్ర మరికొన్ని రాష్ట్రాలలో 12 గ్రామీణ మరియు 7 పట్టణ ప్రాంతపు పాల కేంద్రాలను స్థాపించుటకు ఉద్దేశించబడినవి. ఇవికాక ఇరవయ్యవ 1956-61 లో ఆయా ప్రాంతాలలోగల పాలు, వెన్నకొరకు తీర్చుటకై 33 సహకార ఉత్పత్తి కేంద్రాలు విస్తరించుటకు చేయబడినవి.

ఇతర పార్టీలతో ఎన్నికల ఒప్పందం

జనసంఘ వైముఖ్యం

న్యూఢిల్లీ, జూలై 24

ఏ ఇతర అఖిలభారత పార్టీతోను ఎన్నికల ఒప్పందం చేసుకొనరాదని అఖిలభారత జనసంఘ కేంద్ర కార్యవర్గం నేడు నిర్ణయించింది.

క్రైస్తవమిషనరీల కార్యకలాపాలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నియమించిన సంఘం సమర్పించిన నివేదికను కూడ కార్యవర్గం పరిశీలించింది.

భారతీయక్రైస్తవులు ఆ సంఘం పేర్కొన్నట్లు ఒక విశ్వ స్వతంత్ర సంస్థగా ఏర్పడాలిగాని విదేశీ సహాయముపై ఆధారపడరాదని కార్యవర్గం కోరింది.

హైద్రాబాద్ రాష్ట్రోన్నతి పనివారల సమావేశం

హైద్రాబాదు, జూలై 24

హయిద్రాబాద్ రాష్ట్రోన్నతి పనివారలసభలు రాష్ట్రోన్నతి పారిశ్రామిక కేంద్రసహకారసంస్థ ఆధ్వర్యములో నాంపల్లిరైల్వేస్టేషనుకు ఎదురుగాగల రాంప్రసాద్ ధర్మశాలలో 29 జూలై సాయంత్రం నాలుగుగంటలకు ప్రారంభమవుతవి. ఇవి రెండు రోజులు జరుగగలవు. వీనికివాణిజ్య పరిశ్రమల మంత్రి వినాయకరావు విద్యాలంకార్ ప్రారంభోత్సవము చేస్తారు. ఇందు ఉన్నతపనివారలే కాక అధికారులు అనధికారులు, మన రాష్ట్రపు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతముల ప్రతినిధులు వార్ధాహల్లీ మైసూర్ ప్రతినిధులు పాల్గొనగలరు.

కన్నబిడ్డకై తల్లి సాహసం

దర్భాంగ, జూలై 24

జూలై 17 వ తేదీన దర్భాంగ ఆసుపత్రిలో ఒక భయంకరమైన సంఘటన జరిగింది. అప్పుడే జన్మించిన శిశువును తీసుకొని పోతున్న ఒక కుక్కను తల్లి బాబుపించి తనశిశువును తిరిగి నలగాదించినది. ప్రసవానంతరం ఆకుక్క శిశువును నోటిలో పట్టి తీసుకొని పోతుండగా, ఆ శిశువు ఏడుపు విని తల్లి అస్వస్థావస్థనుండి మేలుకుపడి ఆ స్థితిలోనే కుక్కను బెంబడించినది. కుక్క బెంబడిపడగా కొంతసేపటికి ఆకుక్క శిశువును క్రింద పడవేసి పారిపోయింది.

ఆ ఆసుపత్రిలోని యిద్దరరోగులు ఆ స్థితిలోని తల్లిని, శిశువును వెంటనే వైద్యసహాయానికై ఎమర్జెన్సీ గదికి తీసుకొని వెళ్ళారు. శిశువుకు కూడ తలపై తీవ్రమైన గాయాలు తగిలినవి. అయితే శిశువు వైద్య చికిత్సను పొందిన తరువాత కోలుకొంటున్నాడు.

ఆసుపత్రి ఆవరణలో సుమారు 100 కుక్కలున్నవని, తరిరోగులకు సరఫరా చేయబడే ఆహారాన్ని అపహరిస్తున్నవనీ తెలుస్తున్నది.

వాణిజ్యవ్యాపారాలు

గుర్రాల బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941
(శల్దారు రోడ్డు)
హయిద్రాబాద్ 24-7-1956

120 శేర్ల పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం కొ॥	48-0-0	50-0-0
సింబర్లు కొ॥	51-0-0	53-8-0
సాంబర్లు కొ॥	58-0-0	60-0-0
నూకలు	34-0-0	40-0-0
పరంగల్ సాం॥ కొ॥	61-0-0	63-0-0
కందులు పెద్దవి	44-0-0	46-0-0
కందులు చిన్నవి	38-0-0	41-0-0
మినుములు	55-0-0	58-0-0
లంకలు		
సెనగలు	41-8-0	42-0-0
పెల్లం	38-0-0	42-0-0
తెల్లజొన్నలు	45-0-0	50-0-0
పచ్చజొన్నలు	36-8-0	37-8-0
మిరపకాయలు	170-0-0	235-0-0
దొడ్డుమిర్చి	160-0-0	185-0-0
దనియాలు	88-0-0	95-0-0
పెసళ్ళు	34-0-0	36-0-0
ఉల్లిగడ్డ కొత్తది	11-8-0	13-8-0
పింకమంకు కొ॥	48-0-0	58-0-0
కనుకులు	40-0-0	42-0-0
వెల్లుల్లిగడ్డలు	95-0-0	115-0-0
ఇలాయిచలు (నం॥ 1. 3)		55-0-0
[illegible] (నం॥ 1 3)		94-0-0
ఆముదాలు	50-0-0	51-0-0
పెద్దకందివప్పు	59-0-0	60-0-0
చిన్నకందివప్పు	54-0-0	55-0-0
శనగపప్పు	55-0-0	56-0-0
పెసరపప్పు	52-0-0	53-0-0
మినుపపప్పు	83-0-0	85-0-0
లంకపిండి		46-0-0
శనిచూలు	71-4-0	75-0-0
అబాలు		
పులుపలు		23-0-0
52 శేర్ల పుణియము		
అల్లం	4-0-0	5-8-0
వెల్లిగడ్డ	5-0-0	7-0-0
పసుపుకొమ్ము		15-4-0
ఆవుగడ్డ		6-0-0
40 శేర్ల పుణియము		
పచ్చి	105-0-0	115-0-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన వరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

స్వాతంత్ర్య దిన సందర్భ[illegible]
"లఖ్‌పత్ బిల్డిం[illegible]
(ఫార్మర్ వజీర్ సుల్తాన్ ఆక్షన్ప[illegible]
సికింద్రాబాద్ ప్యారడైజ్ టాకీస్ సమీపమున[illegible]
1956 ఆగష్టు 5 వ తేది ఆదివారము ఉ॥ 10-30 గం॥ వేలం[illegible]
బడును. స్థలవైశాల్యము 10,700 చ॥ గజ॥ ఒక పెద్ద బంగ్లా మరిం[illegible]
విడి యిండ్లతో రెండు పెద్ద యిండ్లు కలిగి నెలకు రు. 900[illegible]
వచ్చును. ఎలక్ట్రిసిటి, నల్లా, బస్సుస్టేజ్ టెలిఫోన్ బజార్, సినిమా
మున్నగు నవీన సౌకర్యములతో ఆరోగ్యవంతమైన ప్రదేశము.
పెట్టుబడికి మంచి విలువనిచ్చునట్టి సువర్ణావకాశము.
సంప్రదించండి: ది రాయల్ ఆక్షనీర్స్
మహమ్మద్ యూనస్ అండ్ సన్స్.
(A.A.) ఆబిడ్‌రోడ్, హైదరాబాద్ (ద) ఫోన్: 5142.

మహంకాళి జాతరకు గొప్ప ఆకర్షణ
మహంకాళి జాతరకొరకు ప్రత్యేక మార్నింగ్ ఆటలు.
15 వ సంయుక్త వారం.

★ లక్ష్మీ ప్రొడక్షన్స్ వారి ★
ఇలవేలుపు
ఒకే పర్యాయము:
రాజేశ్వర్ సికింద్రాబాద్. రహత్ & కమల్ హైద్రాబాద్.

రాజేశ్వర్ సికింద్రాబాద్‌లో
ప్రత్యేక ఆటల సమయములు.
27-7-56: 4 ఆటలు. ఉదయపు ఆట 10-0 గం॥ మ్యాటిని సా॥ 1-45 గం॥
మొదటి ఆట 5-45 గం॥ రెండవ ఆట 9 45 గం॥
28-7-56 " " " "
30-7-56 5 ఆటలు. " " "
(అర్ధరాత్రి ఆట 1-0 గం॥)
30-7-56 4 ఆటలు. " " "
Cima (పూర్ణా రిలీజ్.)

22 వ సంయుక్త వారం
ఏ. వి. యమ్. వారి
"భాయీ-భాయీ"
తారాగణం: అశోక్‌కుమార్, నిమ్మి, నిరూపరాయ్, కిషోర్ కుమార్.
ప్రభాత్ హైద్రాబాదు. అజంతా సికింద్రాబాదు
Trupix. కర్నాటక ఫిలిమ్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
నగీనా ఫిలిమ్స్ వారి
"చార్‌మినార్"
స్టేట్ తాజ్‌మహల్ ప్యారమౌంట్
హైద్రాబాద్. మల్లేపల్లి. సికింద్రాబాద్.
ఆదివారము 1-0 గంటకు అర్ధరాత్రి ఆటయున్నూ, సోమవారమున ఉ॥ 10 30 గం॥ ఉదయపు ఆటయున్నూ ప్యారమౌంట్ టాకీస్ సికింద్రాబాదులో మాత్రమే ఉండును.
మహేశ్వరీ పిక్చర్స్ విడుదల
(Trupix)

ప్యారడైజ్ సికింద్రాబాదులో
50 వ రోజును జయించుకు పోవుచున్నది.
మీ కుటుంబములతో నేడే చూడుడు.
రాజ్యం పిక్చర్స్ వారి
'హరిశ్చంద్ర' [తెలుగు]
తా॥ లక్ష్మీరాజ్యం, రంగారావు, రేలంగి, సూరిబాబు, సూర్యకాంతం, కుచలకుమారి.
దర్శకత్వం:- జంపన. నిర్మాతలు:- శ్రీమతి రాజ్యం.
సంగీతము:- దక్షిణామూర్తి. నృత్యములు:- కుచలకుమారి. రాజసులోచన.
సాగర్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.
మార్కండేయ వరంగల్.
(Cima) [ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.]



[redacted]

[redacted] 00 కిలోమీ[redacted]
[redacted]ం, జూలై 26

—:o:—

[redacted] సుప్రభాత్ (రి), 7-00 [redacted], 7 15 [redacted] కార్యక్రమ వివరణ జి. వంకటాంబాల్ అతుల్ పురిహాయ్-హంసధ్వని (ఆది) కోటీశ్వరఅయ్యర్ వికాంబరనాథమ్ శాస్త్రికల్యాణి (ఆది) దీక్షితర్ మీనాక్షి రావణ-తోడి (ఝంప)త్యాగరాజ 7-45 క-వా, 8 00 అం-వా, 8-15 హిం-వా, 8-30 [redacted] బరోడేకర్ 8-45 తబ్వర్ సుల్తాన్: భూపాల్, గీత్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాస్టర్ కిన్, బాద్రా, కుమ్రా (రి) 1-50 మ-వా, 1-00 [redacted] సంసార్ 1-45 వేణువు (రి) 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి. 3-45 పాఠశాలల కార్యక్రమము 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఎస్. రాజేశ్వరరావు (రి) 5-40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6-00 భజనలు 6-15 జి-లక్ష్మయ్య:కళ్లా 6-30 గ్రామసీమ (స్త్రీలకు) దోమ శాని మొచ్చటలు వార్తలు, అభిప్రాయములు బజారుధరలు, వాతావరణము ప్రముఖ కథలు : ప్రభావతీ ప్రద్యుమ్నము ప్రసంగము గీతావళి (రి) తిరోమణి రామాయణపఠనము 7.00 తె-వా, 7-15 గ్రామసీమ రంగులరాట్నం హైదరాబాద్ పరిసరములు : ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రసంగము పెద్దబ్బాయి ఇడిపడుతు (రి) ఇది మీకు తెలుసునా? 7-30 వార్తాసమీక్ష ప్రసంగము 7-45 మీ ఉత్తరాలకు జవాబులు 7-50 నందులు శ్రీరామమూర్తి 8-30 ప్రసార్ 8-5 (హిం)(ఢిల్లీనుండి రిలే) 8 55 పార్లమెంటు సేదు 9-00 అం-వా, 9-15 ఉ-హి, 9-30 యాత్రికులకు [redacted] కార్యక్రమము, కథనం : సి. వర [redacted] శ్రీ (విజయవాడ నుండి రిలే) 9-50 నందులు శ్రీరామమూర్తి 10-00 జి- లక్ష్మమ్మగారు 10-15 ఖయాల్ 10 30 ప్రసారసమాప్తి.

.....

వెండి, బంగారు ధరలు

సమ్రాల రాఘులు గారి చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్
టెలిఫోన్ నం. 4890.

హైదరాబాద్, జూలై 24

బంగారం	100- 8-0
అలంకరిక	101-0 0
నవరను	67-0-0
కిండ	100 తు॥ 171-0-0
బిల్లర	తు॥ 1॥ 1-11-6

ప్రత్యేక
తగ్గింపు ధరలతో
అమ్మకము
చాల అధికముగా
జరుగు చున్నది.
ఫ్యాషన్స్
పార్కులేన్,
సికింద్రాబాద్-(ద)
ఫోన్: 6258.

వరద నివారణ పథకాలు

న్యూఢిల్లీ, జూలై 24

లోక సభలో శ్రీ భగవత్ఝా ఆజాద్ ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ నీటివనరుల విద్యుచ్ఛక్తి శాఖ డిప్యూటీమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ, కేంద్ర వరద నివారణ బోర్డు వారు ఇటీవల ఆమోదించిన వరద నివారణ పథకాలను గురించి వివరాలను తెలియచేశారు. చూపబడిన మొత్తములు లక్షలలో కలవు.

పశ్చిమబెంగాలు: జల్పైగురివట్టణ సంరక్షణ కార్యక్రమాలు (ప్రథమ దశ) రు. 66.40, కూచ్‌బీహారువట్టణ సంరక్షణ కార్యక్రమాలు (ప్రథమ దశ) రు. 61.25, మాల్దాహంగావట్టణ సంరక్షణ కార్యక్రమాలు (ప్రథమ దశ) రు. 15.18.

బీహార్: బుర్హీగండక్ కుడిఒడ్డునరోజ్ రాజాఅంగరఘాల్ కరకట్టలు రు. 15.68 బుర్హీగండకు కుడి ఒడ్డున నీమానుంచి ఖగేరియా వరకు కరకట్టలు రు- 26.28, బుర్హీగండక్ ఎడమ ఒడ్డున పోరి హానుంచి ఖగేరియావరకు కరకట్టలు- 26.28, బుర్హీగండక్ కుడిఒడ్డున పూసానుంచి అంగర్‌ఘాల్ వరకు కరకట్టలు- 36.05, బుర్హీగండకు ఎడమ ఒడ్డున పూసాకు ఎదురుబొడురుగా ఉన్న స్థలం నుండి జాబేలీ వరకు కరకట్టలు రు- 45.08-

బుర్హీ గండక్ ఎడమఒడ్డున ముజాఫర్‌పూర్‌నుంచి పూసాకు ఎదురుగా ఉన్న ఒక స్థలంవరకు కరకట్టలు రు- 33.81 గంగా మాహీ సంగమస్థానం నుండి మాహీనది ఒడ్డు వెంట ఉన్న 8 వ నం. గట్టు చివరవరకు కరకట్టలు రు- 13.50 బియాంబే నది కరకట్టలు రు 16.60 జాలాల్ నది కరకట్టలు రు- 24.00 ఉత్తర ప్రదేశ్ చిత్రానీ కరకట్టలు రు- 18.48 కాశీఘట్టాల మరమ్మత్తు రు- 55.12 ఆంధ్ర నందిగామ వద్ద బుడమేరు నదిపై రిజర్వాయరు రు- 60.00 బుడమేరు వరద నీటిలో సంగంకృష్ణలోకి మళ్ళింపు రు- 24.00 ఢిల్లీ జమునా నది కుడి ఒడ్డున ఢిల్లీగేటు పవరుహౌస్ నుండి నం- 12 నల్లా వరకు [redacted] రు-12.74 ఢిల్లీవద్ద యమునానదికి వెంట మహానాల కరకట్టలు రు- 17.02 తిరువారూరు అగర్తాలాపట్టణసంరక్షణ రు-13.93.

.....

మైసూరు కాంగ్రెస్ వ్యవహారాలు

త్వరలో అధిష్ఠానవర్గనిర్ణయ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 24

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్యపై కాంగ్రెసు శాసన సభ్యులలోని అధిక సంఖ్యాకులు వెలిబుచ్చిన అవిశ్వాస ప్రకటనపట్ల కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఒకటి రెండు రోజులలో అంతిమ నిర్ణయాన్ని గైకొంటుందని నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

శ్రీ హనుమంతయ్య కాంగ్రెసు అధ్యక్షునికి తన రాజీనామాను సమర్పించినట్లు తెలుస్తున్నది. అధిష్ఠానవర్గం గైకొనే ఎట్టి నిర్ణయానికైనా కట్టుబడి ఉండడానికి శ్రీ హనుమంతయ్య నిర్ణయించారు.

అధిష్ఠానవర్గం ప్రధాని నెహ్రూ రాకకై ఎదురు చూస్తున్నందున మైసూరు వ్యవహారంపై నిర్ణయం వాయిదా పడింది.

గూర్ఖా కుటుంబ హత్య

డెహ్రాడూన్, జూలై 24

ఒక గూర్ఖా కుటుంబంలోని నలుగురు సభ్యులు నేడిక్కడ హత్య చేయబడి ఉన్నారు. ఇంటిలోని ఇద్దరు ఇరుగు పొరుగు అయినారు. కుటుంబంనుండి రు. 1000 విలువగల ఆభరణాలు అపహరించబడినవి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సిమెంటు దిగుమతి

న్యూఢిల్లీ, జూలై 24

1956 లో ఇంతవరకు భారతదేశం 13,000 టన్నుల సిమెంటును దిగుమతి చేసింది. ఇందులో 10,300 టన్నులు రుమేనియానుంచి, తక్కిందంతూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌ల నుండి వచ్చింది-

లోకసభలో ఈమధ్య ఒకప్రశ్నకు సమాధానంగా వాణిజ్యపరిశ్రమలమంత్రి శ్రీ టి-టి. కృష్ణమాచారి యీవిషయాన్ని వెల్లడించారు.

ఇతరదేశాలనుండి సిమెంటునుదిగుమతి చేసుకొనే విషయమై రాయబారాలు జరుగుతున్నాయనీ, టన్నుకు 165 పిల్లింగులు మొదలుకొని 179 పిల్లింగులవరకు ధరపెట్టి సుమారు 190,000 టన్నులనిసిమెంటును రష్యా, రుమేనియా, యుగోస్లావియా, పోలెండు, జపానులనుండి దిగుమతి చేయ సంకల్పించామనీ, ఆయన వివరించారు.

...—

కాలువ నీటితగాదా

న్యూఢిల్లీ, జూలై 24

ఇండస్‌నదీ జలాల పథకము వినియోగాన్ని గురించి సమగ్రపథకాన్ని తయారు చేసే విషయమై ఇండియా-పాకిస్తాన్ ప్రతినిధులమధ్య రాయబారాలు ఇంకా సాగుతూనే ఉన్నాయని లోకసభలో శ్రీ శ్రీనారాయణదాస్, శ్రీ గిద్వానీ, శ్రీ భగవత్ఝా, ఆజాద్‌ల ప్రశ్నలకు సమాధానంగా ఇరిగేషన్, విద్యుత్తుశాఖ ఉపమంత్రి శ్రీ జయసుఖ్ లాల్ హాథీ తెలియచేశారు.

ఆయన ఇంకా ఇలావివరించారు: మే 21 వ తేదీన ఉభయ ప్రభుత్వాలప్రతినిధులార్థం ప్రపంచ బ్యాంకు ఒక నివేదికనుఅందజేసింది. బ్యాంకు నివేదికకు జూన్ 18 వ తేదీన జవాబు పంపబడింది. ప్రపంచ బ్యాంకు సహాయంతో 1957 మార్చి 31 వ తేదీ వరకు ఈకార్యక్రమాన్ని కొనసాగించాలని సంకల్పించబడింది.

.. ...

సోవియట్ దేశంలో టాగూర్ రచనల ప్రచురణ

[redacted], జూలై 24

విదేశ రచయితల గ్రంథాలు సోవియట్ దేశంలో ఎక్కువ ప్రతులలో ప్రచురించబడుతున్నాయి. ఉదాహరణకు, ఖార్కోవ్ లోని ప్రుంతీ ప్రచురణాలయం- యిది రిపబ్లిక్‌లో కంతటికీ పెద్ద ప్రచురణాలయం- జనవరినెల నుండీ, బాల్జక్, హాత్యాగో, వెల్స్, హంగేరియన్ రచయిత కాల్మన్ మిక్సజత్, చెక్ రచయిత హాసెక్, జైనిన్ రచయిత ఫుయుహిక్ రచితం! విదేశ గ్రంథకర్తలపుస్తకాలు 30 లక్షల ప్రతులకు పైగా ప్రచురించి ది.

భారతీయ గ్రంథకర్త రవీంద్రనాథ్ టాగూర్ రచించిన 'పస్తకం' అనే నవల 75 వేల ప్రతులలోనూ, ఆయన వ్రాసిన 'ఆ తెయిగీం' 165 వేల ప్రతులలోనూ ప్రచురించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

రిచర్డు నిక్సన్‌పై వ్యతిరేకోద్యమం

హారోల్డు స్టాసన్ ప్రారంభించనున్నారట

వాషింగ్టన్, జూలై 24

ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ నిరాయుధీకరణ సెక్రటరీ హారోల్డు స్టాసన్ వైస్ ప్రెసిడెంట్ రిచర్డు నిక్సన్‌ను తప్పించడానికి తానొక ఉద్యమానికి నాయకత్వం వహించదలచుకున్నట్లు నేడిక్కడ ప్రకటించారు. 1956 నవంబరులో జరుగనున్న ఎన్నికలలో రిపబ్లిక్ పార్టీ టికెట్ పై ఐసెన్ హోవర్‌తోపాటు పోటీ చేయకుండా చేయడానికి ఆయన ప్రయత్నిస్తారట

రిపబ్లికన్ పార్టీ ప్రెసిడెంట్ అభ్యర్థిగా మిస్టర్ నిక్సన్ గవర్నర్ క్రిస్టియన్ హెర్టర్ జనాధిపతిత్వానికు తాము కృషి చేయగలమని ఆయనన్నారు.

ఇండియాలోని పాక్ హైకమీషనర్

అధికార పత్రాల సమర్పణ

కొత్తఢిల్లీ, జూలై 24

భారత దేశములోని పాకిస్తాన్ హైకమీషనర్ మియా జైదొద్దీన్ తన అధికార పత్రాలను రేపు ఉదయం ప్రధానమంత్రికు అందజేయగలడు.

ఇదేరోజు ఇతను రాజఘాట్‌లోని మహాత్మాగాంధి సమాధికి వెళ్ళి పుష్పాంజలిని ఘటించగలడు-

ఆకలి-దారిద్ర్యాల నిర్మూలించిననే సార్థక్యము

శ్రీ రామచందర్ రావు ప్రసంగం

హైకోర్టు, జూలై 24

స్వరాజ్యం మన జన్మహక్కు అని లోకమాన్యతిలక్ ప్రకటించినదినోత్సవం ఆకలిదారిద్ర్యముల నిర్మూలించి ప్రైవేటు యాజమాన్యమును లేకుండా చేసి సమానత్వ ప్రాతిపదికపై మానవ సమాజాన్ని నిర్మించినప్పుడే పరిపూర్తి కాగలదు అని ఆంధ్రదేశంలోని ప్రముఖ భూదాన కార్యకర్త శ్రీ గోవరాజు రామచందర్ రావుగారు నిన్న సాయంత్రం కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో తిలక్ శతజయంతి సందర్భంలో పేర్కొన్నారు. ఈసమావేశానికి ముండిజగన్నాథం అధ్యక్షత వహించారు. ఇందు పలువురు రచయితలు, కవులు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

రామచంద్రరావుగారు ఇలా ప్రసంగించారు:.

బాలగంగాధర తిలక్ భారతీయులకు స్వరాజ్యం జన్మహక్కనే నినాదాన్ని అందించారు- గాంధీజీ దీనినిజమలుపరచారు. సాంఘిక సాంప్రదాయాలకు అనుగుణంగా లేని రాజకీయ శాసనాలు మార్చబడవలెను. నేడు ఒకదేశ శాసనాలు ఏకొద్దిమంది ధనికులకో లేక తదితరులకో రక్షణ కల్పించేవైన అవి మార్చబడవలెను. సాంఘిక అసమానత్వాల తొలగింపవలెను. తిలక్ గాంధీజీలు భారతదేశమును ఏ ఆశయాల ప్రకారం పునర్నిర్మాణం చేయదలచారో తూచతప్పకుండా దిద్దదలచారో వాటిని మనం పూర్తి చేయవలెను. పర్యాలంతా తమ తమ కాంక్షలను విధులను గుర్తించి తగు మార్పులు తీసుకొని వచ్చినప్పుడే స్వరాజ్యం సార్థక్యం కాగలదు.

వ్యాస దినోత్సవం

హైదరాబాద్, జూలై 24

హైదరాబాద్ సంస్కృతి విశ్వపరిషత్తు ఆధ్వర్యంలో ఈ నెల 22 వ తేదీన వ్యాసపౌర్ణిమ వివేకవర్ధనీ కళాశాల ఆవరణలో జరుపబడినది. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ నూరిభగవంతం అధ్యక్షతవహించారు. ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో అసిస్టెంట్ డైరెక్టర్ కె. లక్ష్మణశాస్త్రిగారి వైదిక ప్రార్థనలతో కార్యక్రమం ఆరంభమైనది. వీరు వ్యాసుణ్ణిగూర్చి వ్రాసిన మూడు శ్లోకాలనూ పఠించి వినిపించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్యేంద్రశర్మ వ్యాస దినోత్సవము తాము ఏ ఆశయాలు ఉద్దేశాలతో జరుపుతున్నదీ వివరించారు. కేంద్ర పరిషత్తు ఈదినమును జరుపుటకు ఆదేశించినదని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారి అధ్యక్షతన శ్రీరామనవమి ఉత్సవములు సందర్భమున వాల్మీకిజయోత్సవము జరుపబడిన సంగతిని గూడా సభీకులజ్ఞప్తికి తెచ్చారు.

ప్రొఫెసర్ టి. వీరభద్రుడు ప్రసంగిస్తూ, భారతీయ సంస్కృతిని పరిపుష్టం చేసినది వేదవ్యాసుడనని వ్యాసుడు ప్రపంచపు గొప్పకవులలో ముఖ్యులని పద్దెనిమిది పురాణాలను మహాభారతాన్ని భగవద్గీతను వీరు రచించి సంస్కృత భాషకు గొప్ప సేవ చేసి చిరస్మరణీయులైనారని ప్రపంచపు నాలుగు చెరగుల వ్యాపించిన భారతీయ తత్వశాస్త్రానికి పునాదులు వేసినవారని వ్యాసుడు లేనిది భారతీయసంస్కృతే లేదనిఅన్నారు.

ఆటవిశాఖకు భవనాలనిర్మాణం

హైదరాబాద్, జూలై 24

ఆటవీ శాఖ కార్యాలయాలకు, ఉద్యోగుల వసతికి క్వార్టర్ల నిర్మాణానికి 1956-57 బడ్జెటులో రు. 4 లక్షల మొత్తంఏర్పాటుచేయబడింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ పథకం చేపట్టబడుతుంది.

ఆటవీ శాఖ ఉద్యోగులు, పనివారలు ఎక్కువగా ప్రైవేట్ భవనాలలో ఉంటున్నారు. ఆటవీశాఖకు కేటాయించబడిన కొన్ని ప్రభుత్వ భవనాలు చాల పాతవి, నరిపోనివిగా ఉన్నవి. అదీగాక ఆటవీశాఖఉద్యోగులు సామాన్యంగా అడవిప్రాంతాలలోని లోపలి భాగాలకు పంపించబడినారు. అక్కడ వసతిగృహాలు అభివృద్ధికుండా ఉన్నవి.

[ఎ-ఎన్-ఎస్]

నగరంలో తిలక్ జయంత్యుత్సవాలు

హైదరాబాద్, జూలై 24

తిలక్ శతజయంత్యుత్సవ సందర్భంలో గాంధి భవన్ ఆడిటోరియం నందు నిన్న సాయంత్రం హైదరాబాదు నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బహిరంగసభ జరిగినది. ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. దీనిలో హోంమంత్రి చిందూ, ఆర్థిక మంత్రి విసయకరావు, విద్యాలంకార్, పండిత నరేంద్రజీ ఎం. ఎల్. ఎ. వాసుదేవ నాయక్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రెవరెండ్ జె. జె. పాల్సీ, అజయాసూఫ్ ప్రసంగించారు.

జోగ్లేకరుంట జవార్దన హరిభజన్ వారు ఈ జయంతి సందర్భంలో జాతీయ గీతాలు పాడుతూ 23 వ తేదీ ఉదయం ప్రభాత ఫేరీని తీశారు.

కవాడిగూడా బస్తీ కాంగ్రెసు కమిటీ నిన్న ఉదయం తిలక్ జయంతిని జరుపుకొన్నది. శ్రీమతి బి. అనంత లక్ష్మీదేవి ఈ ప్రదేశంలో తల్లులు పనిచేయు సమయంలో పసిపిల్లల పోషణాదికముల చూచు మందిరమునకు ప్రారంభోత్సవం చేసినది. ఆంధ్ర యువతీ మండలి దీనిని నిర్వహించుచున్నది. ఈ కార్యక్రమమందు ఎ. శ్యామలదేవి- ఇ- రాజ్యలక్ష్మీదేవి, ఛాయాదేవి, జె- సీతాకుమారిగారలు పాల్గొన్నారు- మునిసిపల్ కార్పొరేటర్ బస్తీ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు గంగాలక్ష్మీనారాయణగారి అధ్యక్షతన సమావేశం ముగిసినది-

---

పాట్నాకు శ్రీ వి. శేషయ్య ప్రయాణం

హైదరాబాద్, జూలై 24

అఖిలభారత ప్రాథమిక ఉపాధ్యాయుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. శేషయ్య జూలై 26వ తేదీన పాట్నాకు ఫెడరేషన్ కార్యవర్గ సమావేశములో పాల్గొనడానికై వెళ్ళుతున్నారు. ఈసమావేశం జూలై 29వ తేదీన జరుగుతుంది. అక్కడినుండి వీరు బిహార్ రాష్ట్రములో పలు ప్రాథమిక ఉపాధ్యాయుల మహాసభకు అధ్యక్షతవహించడానికి వెళ్ళుతారు. ఆగస్టు మొదటివారంలో హైదరాబాదుకు వస్తారు.

.....

పి-సి-సి- అధ్యక్షులు

హైదరాబాద్, జూలై 24.

నిన్న అదిలాబాదుజిల్లాపర్యటనకై వెళ్ళినహైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీజె-వి-నరసింగరావుగారు ఈరాత్రికి హైదరాబాదు తిరిగి వచ్చి రేపుఉదయం 10-30 గంటలకు గాంధీభవనంలో జరుగబోయే హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గసమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

...—

రోడ్డు రవాణా ఉద్యోగుల నిరసనదినం

హైదరాబాద్, జూలై 24

రోడ్డురవాణాశాఖ ఉద్యోగులు యూనియన్ పిలుపు మేరకు నిరసనదినం "నిరసనదినం" జరిపారు. అధికారులు ఉద్యోగులకు మంచిసౌకర్యాలు కలుగజేయాలని, అందుకై కలసంఘటితశక్తిని ప్రదర్శించడానికి ఈ చర్య తీసుకోబడింది.

ఉద్యోగులు "బ్యాడ్జీలు" ధరించి పనిలోకి వెళ్ళారు.

కాళిదాస దినోత్సవం

హైదరాబాదు, జూలై 24

నిన్న దసరాలో హైదరాబాద్ సంస్కృతి విశ్వపరిషత్తు ఆధ్వర్యంలో కాళిదాస దినము జరుపబడగలదు.

మొన్న వ్యాసపూర్ణిమ సందర్భంలో వ్యాసదినము వివేకవర్ధిని కళాశాల ఆవరణలో జరుపబడినది- ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ నూరి భగవంతం ఈ సమ్మేళనమునకు అధ్యక్షత వహించారు. కె. లక్ష్మణశాస్త్రిగారి వైదిక ప్రార్థనలతో కార్యక్రమము ప్రారంభమైనది.

పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్యేంద్రశర్మ ప్రొఫెసర్ టి- వీరభద్రుడు హనుమంతాచార్య కె. పి భాకరశాస్త్రి మున్నగువారు మాట్లాడారు.

గ్రామవార్తలు

భూదాన గ్రామనిర్మాణం

వరంగల్, జూలై 20

ములుగుతాలూకా ముచ్చాపురం పాడు గ్రామము శ్రీ తుంగతుర్తి వెంకటకృష్ణశాస్త్రిగారు భూదాన సమితికి దానమిచ్చినభూమిలో లక్ష్మీనరసింహనగరం అను పేరుతో నూతన భూదాన గ్రామనిర్మాణం గావించుటకు తీర్మానించబడినది-

ఈసందర్భములో జూలై 18 తేదీన శ్రీ ఉజతవజోలున నర్సయ్య గారి ఆధ్వర్యమున జండాపండగను చేసి అటుపిమ్మట నూతన గ్రామప్రజల పొత్కార్యార్థం ఒక మంచినీళ్ళ బావికి పైవారిచే శంకుస్థాపన చేయనైనది. వినోబా కుటీరమను పేరుతో ఒక చరఖాశ్రమము కూడ నిర్మించబడి శ్రీయుత నుబ్బారెడ్డి వెంకటరాములు తాలూకా కాంగ్రెసు ఉపాధ్యక్షులచే ప్రారంభించబడినది.

సిద్దిపేటలో ఆర్ట్స్ కాలేజీలో ప్రవేశం గడువు పొడిగింపు

సిద్దిపేట, జూలై 23

ఇక్కడి ఆర్ట్స్ కాలేజీలో ప్రీయూనివర్సిటీకోర్సులో ప్రవేశం కొరకుతేదీ జూలై 30వరకుగడువుపొడిగించబడింది. కాలేజీలో సైన్స్ విద్యార్థులప్రవేశానికిగూడతరగతులు స్థాపించబడగలవు. విద్యార్థులసౌకర్యార్థం హాస్టలు వసతి ఏర్పాటుకల్పించబడింది. విద్యార్థులకు మామూలు వ్యయంతో అన్నిసౌకర్యాలుకల్పించబడగలవు. వీరి విద్యార్థులపై ఆర్థికభారం కొంత తగ్గించబడగలదని కాలేజీ మానేజిమెంటు కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

మెదక్ బాలికా పాఠశాలలో ఎనిమిదవ తరగతి

మెదక్, జూలై 24

ఈనెల 15వ తేదీనుండి మెదక్ బాలికా పాఠశాలలో ఎనిమిదవ తరగతి తెరవబడినది- జిల్లా కలక్టర్ కితరగతి ప్రారంభోత్సవంచేశారు.

స్థానికవార్తలు

వివేకవర్ధని కళాశాలలో

సంస్కృత భాషా ప్రచారసమితి ఆధ్వర్యంలో "తిలక్ జయంతి" జరిగింది. "కర్మయోగి" అనేవిషయంపై వక్తృత్వ పోటీలు కూడా నిర్వహించబడినవి. తిలక్ చిత్రపటానికి పుష్పమాలలంకృతం చేయబడినవి. శ్రీ బలదేవశర్మ సభ్యులాదాలతో సమావేశం ముగిసినది.

వివేకవర్ధనీ కళాశాలలో

సంస్కృతం తెరగతుల విద్యార్థులు, సంస్కృత విద్యార్థి సంఘం నెలకొల్పారు. దీనికిఅధ్యక్షులుగా శ్రీవడిక ఆశీర్వాదమును కోల్డాడు.

కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో

గురువారం జూలై 26 సాయంత్రం 6 ఘంటలకు శ్రీ మాడభూషి కె జగన్నాథాచార్యుల గారిచే జైమిని భారతమునుండి 'భక్త చంద్రహాస' హరికథా రూపమున చెప్పబడును.

.....

సోషలిస్టు వారం

పార్టీ ఆశయాల ప్రచారానికి మార్గాల అన్వేషణ

హైదరాబాద్, జూలై 24

సోషలిస్టు వారాన్ని జరిపే సందర్భంలో ప్రజల సహాయ సహకారముల పొందుటకై అనుసరించవలసిన మార్గములనుగూర్చి సోషలిస్టు పార్టీ కార్యకర్తలు మరియు సానుభూతిపరుల సమావేశం రాజాబహదూర్ గిర్జీ కోఠిలో జరిగినది. సోషలిస్టు పార్టీ చైర్మెన్ డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఈసమావేశానికి అధ్యక్షత వహించారు సాహిత్యం, కరపత్రాలు, పుస్తకాలు, సమావేశాలు సభల ద్వారా తమపార్టీ ఆశయాల ప్రచారం చేయుటకు ఉద్దేశింపబడినది.

హైదరాబాదుకు రాక

కవిరాజ్ పండిత, దర్శనదత్త శర్మవైద్య బాపస్పతి, ప్రపంచ ప్రఖ్యాత గాంధేయవాది కనిపెట్టిన వారు.

నవరత్నకల్ప

హైదరాబాదు వచ్చెదరు.
హైదరాబాదునందు ప్రతి నెల 29 వ తేది
తాజ్‌మహల్ హోటల్
కింగ్‌కోఠిరోడు, ఫోన్: 5591
సంప్రదించు వేళలు:
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటల వరకు వారిని కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమముతప్పకుండుటకు వీరు విమానములో భక్త చంద్రహాస హరికథా రూపమున చెప్పెదరు.
"నవరత్నకల్ప" వాడండి:
రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము. నీలమణి వగైరా తొమ్మిది విలువగల రాళ్ళు కలిసినవి.
దీర్ఘనాడ్యులకు నిర్మూలనమునకు:- గుండె జబ్బు హిస్టీరియా- నరములబలహీనత్వము ఉబ్బసము, అతిమూత్రవ్యాధి, అతిమరుపు, నెత్తురు చెడిపోవుట, అజీర్ణవ్యాధి, మొలలు, బోదకాళ్ళు.
ఈ మందును ఉపయోగించండి నుస్తీరి ఆరోగ్యమును పొందుటకు ఇది ఒకటే మందు.
అన్ని కొట్టులు అడ్రసులకు, మరియు ఉచితలిటరేచరుకు వ్రాయండి.
Navaratna Kalpa pharmacy
Jullandur city (Ind)
గ్రామ్స్ నవరత్న:

నేటి రాత్రి నేటి రాత్రి
పి. యన్. అరోరా వారి
"హలాకు"
తారలు.- మీనాకుమారి, అజిత్, వీన, హెలెన్, సుందర్, షమ్మి.
రాయల్ క్రిష్ణ
హైదరాబాద్.
మినర్వా సికింద్రాబాద్.
కాంప్లిమెంటరీలు చెల్లనేరవు. (రాజశ్రీ రిలీజ్.)

ఒకే పర్యాయము:
సాగర్ & అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.
పోషకులకు హెచ్చరిక: ఆదివారము 1-0 గంటకు అర్ధరాత్రి ఆటయున్నూ, సోమవారమున ఉ॥ 10-30 గం॥ ఉదయపు ఆటయున్నూ అజంతాటాకీస్ సికింద్రాబాద్‌లో మాత్రమే యుండును.

Trupix ఫ్రమ్ యా విడుదల.
Edited printed Published by N. Narotham Reddy
M.A at the Golkonda Publication Ltd Hyderabad